

ESTD : 1999

# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY


# ఉమ్మడి నల్గొండ జిల్లా


మంగళవారం 23-06-2026 | పేజీలు :08


## మత సామరస్యానికి ప్రతీకలు దేవాలయాలు

**చిలుకూరు, జూన్ 22 (విజన్ ఆంధ్ర)**



మతసామ్రాస్యానికి ప్రతీ కలు దేవాలయాలని కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. చిలుకూరు మండలంలోని చెన్నాల గూడెం గ్రామంలో సోమవారం సాయిబాబా దేవాలయ పునః ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి ఆయన మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా ముస్లిం బాబా ను ప్రతిష్టించి దేవునిగా ఆరాధించడం మతసామరస్యానికి ప్రతిక అని కమిటీ సభ్యులను కొనియాడారు.అన్నదాన కార్యక్రమంలో చురుకుగా పాల్గొంటున్న యువతీ యువకులను, గ్రామస్తుల అభినందించారు.దేవాలయ అభివృద్ధికి ఎల్లవేళల కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తదనంతరం కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు అక్కినపల్లి జానకి రామాచారి, గ్రామ శాఖ అధ్యక్షులు పుట్టపాక లింగరాజు, బిఆర్ఎస్ గ్రామ నాయకులు గంట శీను, పుట్టపాక కొండయ్య, జోనబోయిన బిక్షం, కమిటీ సభ్యులు కమతం బుచ్చమ్మ, లక్ష్మి , సంపతి వెంకన్న, కోటయ్య గ్రామ పెద్దలు, యువతి యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఫణిగిరి బౌద్ధ కేత్రానికి 1.61 లక్షలు మంజూరు :మంత్రి జూపల్లి కృష్ణ రావు

**తుంగతుర్తి, జూన్ 22 (విజన్ ఆంధ్ర);**



బుద్ధుని స్ఫూర్తితో ప్రజల ఆలోచన విధానం మార్చుకోవాలి అని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు .నాగారం మండల పరిధిలోని ఫణిగిరి బౌద్ధ క్షేత్రానికి 1.61 లక్షలు ,ఈటూరు గ్రామ సమీపంలో ఉన్న గాజుల బండ వద్ద ఉన్న బౌద్ధ ఆనవాలు వెలికి తీయడానికి అభివృద్ధి పనులకు 23 లక్షల రూపాయలు మంజూరు కాగా మందుల సామేలతో కలిసి అభివృద్ధి పనులకు ఫణిగిరి గ్రామంలో గల బౌద్ధ క్షేత్రం వద్ద శంకుస్థాపన చేశారు .ఈసందర్భంగామంత్రి మాట్లాడుతూ ప్రపంచంలో రెండవ స్థానంలో ఉండటంగర్వించదగ్గ విషయమని అన్నారు ,బౌద్ధ క్షేత్రం ప్రపంచ ప్రఖ్యాతి గాంచిందని అన్నారు త్రవ్వకాల్లో బయటపడ్డ బౌద్ధ శిల సంపదను అమెరికాలోని న్యూయార్క్ మ్యూజియంలో ప్రదర్శనకు ఉంచడం ద్వారా ఫణిగిరి కీర్తి ప్రపంచానికి తాకిందన్నారు . ఫణిగిరి పర్యాటకుల సందర్శన కోసం ,రోడ్లు మౌలిక వసతులు మ్యూజియం కోసం ప్రత్యేకంగా 5 కోట్లు మంజూరు చేశారు .అనంతరం ఎమ్మెల్యే మందుల సామేలు మాట్లాడుతూ వెనుకబడిన తుంగతుర్తి నియోజకవర్గం అభివృద్ధిలో ముందంజలో ఉంచ డానికి భారీగా నిధులు మంజూరు చేయాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు . ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ ,ఎస్పీ నరసింహ ,ఆర్కియాలజీ డైరెక్టర్ అర్జున్ ,ఆర్డీవో వేణుమాధవ్, డిసిసి అధ్యక్షుడు గుడిపాటి నరసయ్య ,వ్యవసాయ కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్ ,ఆర్కియాలజీ ఏడి నాగలక్ష్మి ,డిప్యూటీ డైరెక్టర్ నాగరాజు ,ఫణిగిరి సర్పంచ్ ఎర్ర సావిత్రి ,ఏటూరు గ్రామ సర్పంచ్ వంగూరి దామోదర్ ,తదితరులు పాల్గొన్నారు

## భువనగిరి కోటను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తాం





### పనులను త్వరగా పూర్తి చేయాలి
### అభివృద్ధి పనులను క్షేత్ర స్థాయిలో పర్యవేక్షించిన మంత్రి జూపల్లి కృష్ణారావు

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 22 విజన్ ఆంధ్ర**

భువనగిరి కోటను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతా మనీ పనులను త్వరగా పూర్తి చేయాలని పర్యాటక సాంస్కృతిక పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. సోమవారం భువనగిరి లో కోట క్రింద రోప్‌వే, హోటల్ నిర్మాణం, పర్యాటకులకు మౌలిక సదుపాయాలు, కొండ పైన జరుగుతున్న అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించారు. అధికారులు, అక్కడ అభివృద్ధి పనులు చేపట్టిన కాంట్రాక్టు ఏజెన్సీ ప్రతినిధులతో మంత్రి మాట్లాడారు. వివిధ విభాగాల ఆధ్వర్యంలో జరుగుతున్న పనుల పురోగతిపై మంత్రి ఆరా తీశారు. పనుల్లో తీవ్ర జాప్యం జరిగిందని అసహనం వ్యక్తంచేశారు. కొండ క్రింద(లోయర్ స్టేషన్ లో) రోప్ వే నిర్మాణం, హోటల్, పార్కింగ్, రెస్ట్ రూమ్స్, చిల్డ్రన్ ప్లే ఏరియా, రాక్ గార్డెన్ కు విద్యుత్ దీపాల అలంకరణ, కొండపైన (అప్పర్ స్టేషన్) కోట పునరుద్ధరణ, వాటర్ బాడీస్ బ్యూటిఫికేషన్, కేఫెటెరియా, కోట చరిత్రని తెలియజేయడానికి ఇంటర్ప్రిటేషన్ సెంటర్, మెట్ల పునరుద్ధరణ, ఎంట్రన్స్ ప్లాజా, టికెట్ కౌంటర్, వెయిటింగ్ లాంజ్, రెస్టారెంట్, పర్యాటకులకు మౌలిక సదుపాయాలపై సుదీర్ఘంగా చర్చించారు. భువనగిరి కోటను అత్యంత ఆధునీకరణ చేస్తున్నాం.కోట వైభవం ఉట్టిపడేలాదీనిని తీర్చిదిద్దుతున్నాం. అక్టోబర్ 2 నాటికి పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పర్యాటక అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించామని తెలిపారుగత పాలకులు పర్యాటకాన్ని నిర్లక్ష్యం చేశారు. కనీస వసతులు కూడా కల్పించలేదు.నూతన పర్యాటక విధానాన్ని తీసుకువచ్చి పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నాం. తెలంగాణను దేశంలోనే అత్యంత ప్రాధాన్య పర్యాటక గమ్యస్థానంగా తీర్చిది ద్దడం, పర్యాటకం ద్వారా సంపద సృష్టి, ఉద్యోగ ఉపాధి కల్పన లక్ష్యంగా సమగ్ర కార్యాచరణతో ముందుకుసాగుతున్నాం.2047 నాటికి తెలంగాణను అంతర్జాతీయ స్థాయి (మిగతావార్త 2వ పేజీలో)

## నార్కట్ పల్లి ప్రధాన రహదారి సమస్య పై కలెక్టర్‌కు వినతి

**నార్కట్ పల్లి, జూన్ 22(విజన్ ఆంధ్ర ):**

వర్షాకాలం ప్రారంబ మైన దృష్ట్యా త్వరగా పట్టణంలో పేరూకుపోయిన ప్రధాన రహదారి సమస్యను పూర్తి చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు బి జే పి యువ నాయకుడు పాలకూర రమేష్ వినతి పత్రం సమర్పించారు. సోమవారం జిల్లా కేంద్రం లో నిర్వహించిన గ్రేవెన్స్ డే కార్యక్రమంలో రమేష్ పట్టణం లో విస్తరణ పేరు తో చేపట్టిన రోడ్డు పనులను మధ్య స్తరంగా ఆపేయడంతో పట్టణ ప్రజలు నానా అవస్థలుపడుతున్నారని జిల్లా కలెక్టర్ చంద్ర శేఖర్ కు అందజేసిన వినతి పత్రంలో వెల్లడించారు. నార్కట్‌పల్లిలో ఉన్న ప్రధాన రహదారి పూర్తిగా ధ్వంసం అయినదని,2021 లో రహదారి మరమత్తు పనులు ప్రారంభించి ఇప్పటికీ 5 సంవత్సరాలు గడిచిన నేటికీ రహదారి పనులు పూర్తి కాలేదని పేర్కొన్నారు. పనుల సగం చేసి మధ్యలో నిలుపుదల చేయడంతో రోడ్డు మొత్తం గుంతలుగా ఏర్పడి వాహనాల రాకపోకల తీవ్ర ఇబ్బం దులు ఎదురవుతున్నాయి అన్నారు. ముఖ్యంగా నార్కట్‌పల్లి



బస్టాండ్ నుండి నల్గొండ వెళ్ళే ప్రధాన మార్గంలో రోడ్డు తవ్వి, పనులు పూర్తి చేయకుండా అసంపూర్తి వదిలి వేయడంతో వర్షాలు వచ్చినప్పుడు వర్షం నీరు నిలిచి, ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడుతూ ప్రమాదాలకు నెలవైదన్నారు. నిత్యం వందలాది మంది పేద ప్రజలు బస్టాండ్ నుండి కామినేని హాస్పిటల్‌కు వస్తుంటారు. రోడ్డు సరిగ్గా లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారన్నారు. ఇట్టి వినతి పై సానుకూలంగా స్పందించిన కలెక్టర్, ఆర్ అండ్ బి అధికారులతో మాట్లాడి తొందరగా పూర్తి చేసేలా కృషి చేస్తామని కలెక్టర్ తెలిపినట్లు రమేష్ వివరించారు.

## ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి





### జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, విజన్ ఆంధ్ర**

జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సోమవారం కలెక్టర్ ఛాంబర్ లో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజావాణి దరఖాస్తులను ప్రజల నుండి స్వీకరించారు అదేవిధంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు,రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి , వివిధ ప్రాంతాల ప్రజల నుండి వచ్చిన 94 అర్జీలను స్వీకరించి అందులో రెవిన్యూ శాఖ 63, జిల్లా గ్రామీణభివృద్ధి 8, మున్సిపాలిటీ 6,సర్వే ల్యాండ్ 6, జిల్లా పరిషత్ 2, ఈఈ ఆర్ అండ్ బి 2, విద్యా 2, ఏ డి మైన్స్,సంక్షేమ శాఖ, సోషల్ వెల్ఫేర్, ఎక్సైజ్, ప్రణాళికా శాఖలకు ఒక్కటి చొప్పున వచ్చాయని తెలియజేశారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జయమ్మ , స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కల్పనా,జడ్పీ సీఈవో శోభారాణి , వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## దరఖాస్తుల స్వీకరణ

**తిరుమలగిరి సాగర్, జూన్ 22 విజన్ ఆంధ్ర :**



తిరుమలగిరి సాగర్ మండలం పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రీ -ప్రైమరీ (యూకేజీ) తరగతుల నిర్వహణకు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు మండల విద్యాధికారి కొనమంచలి శ్రీనివాస్ఈప్రకటన ద్వారా తెలిపారు. 2026-27 విద్యా సంవత్సరా నికి గాను మండలంలోని శిల్గాపురం తిరుమలగిరి ప్రాథమిక పాఠశాలలు, అల్వాల, రంగుండ్ల తండా ప్రాథమికోన్నత పాఠశాలలో తాత్కాలిక ప్రాతిపాది కన ప్రీ ప్రైమరీ ఇన్స్ట్రక్టర్లు (టీచర్లు), ఆయాలపోస్టుల నియామకం జరగనుందని తెలిపారు.ఇన్స్ట్రక్టర్ పోస్ట్ కు ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత ఉండాలని, అదేవిధంగా ఈ సి ఈ (ఎర్లీ చైల్డ్ ఎడ్యుకేషన్ )లేదా ప్రైమరీ టీచింగ్ అర్హత ఉన్నవారికి ప్రాధాన్యత ఇస్తామన్నారు. ఈ పోస్ట్ కు ఎంపికైన వారికి నెలకు రూ. 8,000 గౌరవ వేతనం ఉంటుందని అదేవిధంగా ఆయా ఫిమేల్ పోస్టుకు 7వ తరగతి ఉత్తీర్ణులై మార్కుల జాబితా ఉండాలి.ఈ పోస్ట్ కు ఎంపికైన వారికి నెలకు రూ. 6,000 గౌరవ వేతనం చెల్లిస్తామన్నారు. అభ్యర్థుల వయస్సు 18 నుంచి 44 ఏళ్ల లోపు ఉండాలని, ప్రభుత్వా నిబంధనల ప్రకారం ఎస్సీ ,ఎస్టీ, బీసీ, ఈ డబ్ల్యూఎస్ అభ్యర్థులకు ఐదేళ్లు , దివ్యాంగులకు 10 ఏళ్ల వయో సడలింపు ఉంటుందన్నారు. ఎంపిక ప్రక్రియ పూర్తిగా స్థానిక నివాసితులకు అంటే అదే గ్రామము లేదా అదే గ్రామపంచాయతీ పరిధికి చెందిన వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు ఈనెల 22వ తేదీ నుండి 26వ తేదీ సాయంత్రం 4 గంటల లోపు దరఖాస్తులు చేసుకోవాలని, వివరాలకు మండల విద్య వనరుల కార్యాలయం తిరుమలగిరి నందు సంప్రదించగలరు.అన్నారు అందుకు సంబంధించిన దరఖాస్తు ఫారాలు ఆన్లైన్ సెంటర్లో డౌన్లోడ్ చేసుకొని పూర్తిచేసిన దరఖాస్తులను మండల విద్య వనరుల కార్యాలయంలో అందజేయాలని కోరారు.

## మాదకద్రవ్యాల నిర్మూలనకు విద్యార్థుల ప్రతిజ్ఞ

**పెన్ పహాడ్, జూన్ 22 ( విజన్ ఆంధ్ర):**



మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం విద్యార్థులతో మాదకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ చేయించారు. మండల విద్యాధికారి నకిరేకంటి రవి అధ్యక్షతన, అంగన్వాడి ఐసిడిసి సూపర్వైజర్ సుందరి సరిత ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించబడింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థులు చిన్నతనం నుంచే చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. మత్తు పదార్థాల రహిత సమాజ స్థాపనకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్స్ విజయ, ఊర్మిళ, పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## తిమ్మాపూరం ప్రాథమిక పాఠశాల పునఃప్రారంభం

**ఆత్మకూరు(ఎం), జూన్ 22 (విజన్ ఆంధ్ర)**



మండలం తిమ్మాపురం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను సోమవారం రోజున మండల విద్యాధికారీ కె మహదేవ రెడ్డి ప్రధానోపాధ్యాయురాలు సంతోష లు పునఃప్రారంభం చేయడం జరిగింది. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న గ్రామ సర్పంచ్ కొసన లక్ష్మికిష్టయ్య యాదవ్ విద్యార్థులచే జాతీయ గీతాలాపనతో రెండు సంవత్సరాలుగా మూతపడిన పాఠశాలను పునఃప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఉచిత విద్యతపాటుగా దుస్తులు పుస్తకాలు షూస్ మధ్యాహ్నం భోజనం మరియు ప్రభుత్వం అందించే పథకాలకు ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థులకు అవకాశాలు కల్పించాలని గ్రామ పంచాయతీ సర్వసభ్య సమావేశంలో తీర్మానం చేసి ప్రభుత్వానికి వినతిపత్రం అందచేస్తామని అన్నారు. పాఠశాల పునఃప్రారంభానికి కృషి చేసిన ఎంఈఓ పాఠశాల హెచ్ఎం గ్రామ యువతకు గ్రామ సర్పంచికీ విద్యార్థుల తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ప్రైవేట్ పాఠశాలల దోపిడీపై చర్యలు తీసుకోవాలి

**చింతపల్లి, జూన్ 22 (విజన్ ఆంధ్ర):**




చింతపల్లి మండల కేంద్రంలోని పలు ప్రైవేట్ పాఠశాలలు విద్యాసంస్థల కంటే స్టేషనరీ, యూనిఫాం విక్రయ కేంద్రాలుగా మారాయని ఆరోపిస్తూ వాటిపై తక్షణ చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్వీ మండల అధ్యక్షుడు ఆరెకంటి మురళి మండల విద్యాధికారి నీరుడు అంజయ్యకు సోమవారం వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు అవసరమైన పుస్తకాలు, నోట్బుక్స్, యూనిఫాంలు, టైలు, బెల్టులు తదితర వస్తువులను పాఠశాలల ద్వారా లేదా యాజమాన్యాలు సూచించిన దుకాణాల్లోనే కొనుగోలు చేయాలని తల్లిదండ్రులపై ఒత్తిడి తెస్తున్నారని ఆరోపించారు. మార్కెట్లో తక్కువ ధరలకు లభించే విద్యా సామగ్రిని మూడు నుంచి నాలుగు రెట్లు అధిక ధరలకు విక్రయిస్తూ తల్లిదండ్రులను ఆర్థికంగా దోపిడీ చేస్తున్నారని అన్నారు.ఎల్కేజీ, యూకేజీ విద్యార్థులకు సైతం అవసరానికి మించి పుస్తకాలు, నోట్బుక్స్ కొనుగోలు చేయిస్తున్నారని, బయట రూ.1,500 నుంచి రూ.2,000లోపు లభించే బుక్ కిట్లను రూ.15 వేల నుంచి రూ.20 వేల వరకు విక్రయిస్తున్నారని పేర్కొన్నారు. ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిల కారణంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పెండింగ్ నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అలాగే విద్యార్థు లకు సర్టిఫికెట్లు ఇవ్వడంలో కళాశాలలు ఆటంకాలు కల్పించరాదన్నారు. గురుకుల విద్యాసంస్థల్లో మౌలిక సదుపాయాల కొరత, సిబ్బంది సమస్యలు, విద్యార్థుల భద్రత వంటి అంశాలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని వారి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు.

## దేవరకొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా మారుపాకుల సురేష్ గౌడ్

**దేవరకొండ, జూన్ 22 (విజన్ ఆంధ్ర):**



దేవరకొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా దేవరకొండ మండలం తాటికోలు గ్రామానికి చెందిన మాజీ జెడ్పిటిసి సభ్యులు మారుపాకుల సురేష్ గౌడ్ ను నియమిస్తూ జిల్లా పార్టీ అధ్యక్షుడు పున్న కైలాష్ నేత సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా మారుపాకుల సురేష్ గౌడ్ మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకంతోదేవరకొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన ఎమ్మెల్యే బాలు నాయక్ కు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ తనపై పెట్టుకున్న నమ్మకాన్ని మమ్ము చేయకుండా కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలను, ప్రజా సంక్షేమ పథకాలను ఇంటింటికీ తీసుకెళ్లి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. తన ఎన్నికకు సహకరించిన నియోజకవర్గ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## భువనగిరి కోటను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తాం

ఆధాత్మిక, వారసత్వ సాంస్కృతిక పర్యాటక కేంద్రంగా మార్చడమే మా ప్రభుత్వ లక్ష్యం. యాదాద్రి, భువనగిరి కోట, కొలనుపాకలను అనుసంధానిస్తూ సమగ్ర ఆధ్యాత్మిక--వారసత్వ పర్యాటక సర్క్యూట్ అభివృద్ధి దిశగా ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. తెలంగాణ లోనే కాకుండా, భారత దేశం మొత్తంలోనే అత్యంత విశిష్టమైన బౌద్ధ వారసత్వ క్షేత్రాల పరిరక్షణ, పునరుద్ధరణకు ప్రభుత్వం కృషి చేస్తోంది. దేశ , విదేశీ పర్యాటకులకు అన్ని రకాల వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నాం.స్వదేశ్ దర్శన్ స్కీమ్ 2.0 కింద వ్యయం రూ. 56.81 కోట్ల అంచనా వ్యయంతో భువనగిరి కోటను ప్రపంచ స్థాయి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తున్నాం. వారసత్వ పరిరక్షణ, ఆధునిక సదుపాయా లు, పర్యాటక అనుభవాల మెరుగు దల, రోప్వే ఏర్పాటు ద్వారా పర్యాట కుల సంఖ్య పెరుగుతుందిరాష్ట్ర వ్యాప్తంగా పర్యాటక అభివృద్ధికి ప్రభుత్వం చేస్తున్న కృషికి తెలంగాణ ప్రజలు మద్దతు తెలపాలి.భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లడుతూ రోప్ వే పనుల పరిశీలనలి పర్యా టకులకు ఎంతగానో ఉపయోగపడే భువనగిరి ఖిల్లా రోప్ వే పనుల ప్రగతి ని వారు ప్రత్యేకంగా పరిశీలించారు. తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో కోట పరిసరాల్లో ప్రస్తుతం కొనసాగుతున్న వివిధ పర్యాటక రంగ అభివృద్ధి పనులను, మౌలిక వసతుల కల్పనను వారు నిశితంగా పరిశీలించారు.ఈ సందర్భంగా ఎంపీ చామల మాట్లాడుతూ భువనగిరి కోటను రాష్ట్రంలోనే ప్రముఖ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ముఖ్యంగా పర్యాటకుల సౌకర్యార్థం ఏర్పాటు చేస్తున్న రోప్ వే పనులను ఎలాంటి ఆలస్యం లేకుండా అత్యంత త్వరగా పూర్తి చేయాలని అధికారులను మరియు కాంట్రాక్టర్లను ఆదేశించారు. కొనసాగుతున్న అన్ని అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలతో వేగంగా పూర్తి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, పర్యాటక అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ గౌతమి, జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, పురావస్తు శాఖ డైరెక్టర్ డా. అర్జున రావు, ఆర్డీవో కృష్ణారెడ్డి అధికారులు,పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల రహిత సమాజ స్థాపనే లక్ష్యం

**బీబీనగర్ జూన్ 22 (విజన్ ఆంధ్ర)**



అంతర్జాతీయ డ్రగ్స్ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా, మాదకద్రవ్యాల రహిత సమాజ స్థాపనే లక్ష్యంగా 'ఈగల్ ఫోర్స్ తెలంగాణ' ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో బీబీనగర్ సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని, డ్రగ్స్ మహమ్మారిపై ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా సీఐ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ డ్రగ్స్ రహిత తెలంగాణ మన అందరి ధ్యేయం" అని, యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటూ, తమ భవిష్యత్తును బంగారుమయం చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఎస్ఐ రమేష్ మాట్లాడతూ మాదకద్రవ్యాల వినియోగం వల్ల కుటుంబాలు విచ్ఛిన్నమవుతాయని, "ఘుఎ చీశ్ శీ ణతీబస్త్రం, ఘుఎ్ వర్ శీ ూఱటవ" అనే నినాదంతో ప్రతి ఒక్కరూ ఆరోగ్యకరమైన, సంతోషకరమైన జీవితాన్ని ఎంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నర్సింహా రెడ్డి,ఆకుల రవి,కాసుల మహేష్,ప్రవీణ్,సోమ శివ, అశోక్, నెల్లుట్ల శ్రీశైలం,సుదర్శన్,రొడ్డ శ్రీను,ఉప్పలంచి శ్రీకాంత్,సదానంద్ ఫాల్గొనారు.

## ప్రభుత్వ బడి లో చేరితే ఇంటి పన్ను రద్దు, ఉచిత రవాణా వసతి

**నార్కట్ పల్లి, జూన్ 22(విజన్ ఆంధ్ర ):**




ప్రభుత్వ బడిలో చదివే పిల్లల కుటుంబాల ఇంటి పన్ను రద్దు చేస్తున్నట్లు గ్రామ సర్పంచ్ మచ్చ జయసుధ ముత్యాలు తీర్మానం చేశారు. సోమవారం మండలం పరిధిలోని గోపలాయపల్లిలో గ్రామ సర్పంచ్ మచ్చ జయసుధ ముత్యాలు అధ్యక్షతన నిర్వహించిన గ్రామసభలో గ్రామాభివృద్ధి, విద్యార్థుల సంక్షేమానికి సంబంధించిన ముఖ్యమైన నిర్ణయాలను పాలకవర్గం తీసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఇంటి నుండి పాఠశాల వరకు రాకపోకల కోసం గ్రామ సర్పంచ్ మచ్చ జయసుధ ముత్యాలు తన సొంత ఖర్చులతో ఆటో సౌకర్యాన్ని కల్పించినట్లు తెలిపారు.అదేవిధంగా, గ్రామసభలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులకు సంబంధించిన ఇంటి పన్నును రద్దు చేయాలని గ్రామ పంచాయతీ పాలకవర్గం తీర్మానం చేసుకుంది. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి జి.నిరంజన్,ఉప సర్పంచ్ అరిగెల మమత నరసింహ , వార్డు సభ్యులు బాతుక నరసింహ, దేశగాని రమేష్, గోసుల సుదర్శన్, గోసుల శోభ, గోసుల భద్రాచలం, దేశగాని స్వామి, దేశగాని వేణు, గోసుల శివ లు తదితరులు పాల్గొన్నారు.

## రోస్టర్‌కు విరుద్ధంగా మాదిగల ఉద్యోగాలను ఇతరులకు కేటాయించారు

నార్కట్ పల్లి, జూన్ 22 (విజన్ ఆంధ్ర ):



మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయంలో ఇటీవల చేపట్టిన ఔట్‌సోర్సింగ్ నియామకాల్లో మాదిగ (ఎస్ సి - మాదిగ ) సామాజిక వర్గానికి రోస్టర్ ప్రకారం రావాల్సిన ఉద్యోగాలను నిబంధనలకు విరుద్ధంగా ఇతర వర్గాలకు కేటాయించారని ఎంఎస్ఎఫ్ యూనివర్సిటీ అధ్యక్షుడు మాచర్ల సుధీర్ మాదిగ ఆరోపించారు. ఈ మేరకు సోమవారం ఆధారాలతో కూడిన వినతిపత్రాన్ని యూనివర్సిటీ రిజిస్ట్రార్‌కు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మాదిగలకు కేటాయించాల్సిన గ్రూప్-2 కేటగిరి పోస్టులను రోస్టర్‌ను పక్కనబెట్టి అగ్రవర్ణాలకు కేటాయించడం సామాజిక న్యాయానికి విరుద్ధమని పేర్కొన్నారు. గత మూడు దశాబ్దాలుగా మాదిగల వాటా కోసం ఉద్యమాలు జరుగుతున్నప్పటికీ, విశ్వవిద్యాలయం నియామకాల్లో ఆ హక్కులను కాలరాస్తున్నారని విమర్శించారు. నియామకాలపై స్వతంత్ర విచారణ కమిటీ ఏర్పాటు చేసి, రోస్టర్ ఉల్లంఘనలకు బాధ్యులపై చర్యలు తీసుకోవడంతో పాటు మాదిగలకు రావాల్సిన ఉద్యోగాలను అదే సామాజిక వర్గానికి కేటాయించాలని డిమాండ్ చేశారు. మాదిగల రిజర్వేషన్ల కోసం దశాబ్దాల కాలం పాటు విశ్వవిద్యాలయంలో అనేకమైనటువంటి ఆందోళన కార్యక్రమాలు చేసి సాధించుకున్న రిజర్వేషన్లు విశ్వవిద్యాలయం నియామకాల్లో పాటించలేదని వారు మండిపడ్డారు.. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ ఎంఎస్ఎఫ్ నాయకులు శరత్ ఎస్ ఎఫ్ యూ నాయకులు రవి తదితరులు పాల్గొన్నారు.

## గట్టుప్పల్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడిగా వీరమల్ల శ్రీశైలం గౌడ్ నియామకం

గట్టుప్పల్, జూన్ 22:( విజన్ ఆంధ్ర )



కాంగ్రెస్ పార్టీ గట్టుప్పల్ మండలాధ్యక్షుడిగా తేరటు పల్లి మాజీ సర్పంచ్ వీరమల్ల శ్రీశైలం గౌడ్ నియమితులయ్యారు. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ గోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షుడు పున్న కైలాస్ నేత సోమవారం నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సంద్ర్భంగా వీరమల్ల శ్రీశైలం గౌడ్ తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించినఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు కైలాస ్‌తో పాటు పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలో ేతా నికి కృషి చేస్తూ, కార్యకర్తలను సమన్వయం చేసుకొని ముందుకు సాగుతానని చెప్పారు. అలాగే ఎమ్మెల్యే సహకారంతో ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, మండల అభివృద్ధి కోసం శక్తివంచన లేకుండా పనిచేస్తానని ఆయన పేర్కొన్నారు. శ్రీశైలం గౌడ్ నియామకంపై కాంగ్రెస్ నా యకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలలో ఉన్నతమైన విద్య అందిస్తున్నం

ఆత్మకూర్(ఎం), జూన్ 22 (విజన్ ఆంధ్ర)



లింగరాజుపల్లి గ్రామంలో ప్రాథమికపాఠశాల ప్రారంభిం చిన ఎంఇఓ మహాదేవ రెడ్డి సర్పంచ్ ఎర్ర సోమిరెడ్డి ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠ శాలలో ఉన్నతమైన విద్య విద్యార్థులకు అందిస్తూ ఉదయం అల్పాహారం మధ్యాహ్నం భోజనం ప్రభుత్వం అందిస్తుంది మంచి అనుభవం ఉన్న ఉపాధ్యాయులచే భోధన ప్రైవేట్ పాఠశాలలో అధిక ఫీజులు వసులు చేస్తూ విద్యార్థుల తల్లితండ్రులను ఇబ్బంది పెట్టె ప్రైవేట్ పాఠశాల వద్దు ప్రభుత్వ పాఠశాల ముద్దు అని వారు తెలిపారు. సర్పంచ్ ఎర్ర సోమిరెడ్డి మాట్లాడుతూ మూత పడ్డ పాఠశాల మళ్ళీ పూర్వ వైభవం తేవడానికి నేను ఉప సర్పంచ్ ఇంజమూరి బిక్షపతి చాలా శ్రమించం విద్యార్థులకు మంచి విద్య అందించడమే విధంగా కృషి చేస్తామని అన్నారు అనంతరం ఎంఇఓ మహాదేవ రెడ్డిని సన్మానించారు ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు వార్డు మెంబర్లు తల్లితండ్రులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల నిర్మూలన ప్రతిజ్ఞ

చింతపల్లి, జూన్ 22 (విజన్ ఆంధ్ర):



నషా ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా చింతపల్లి ప్రధాన రహదారిపై ఆదివారం మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. చింతపల్లి ఎస్సై ముత్యాల రామ్మూర్తి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, యువత, పోలీసు సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్సై ముత్యాల రామ్మూర్తి మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగం వ్యక్తుల భవిష్యత్తును దెబ్బతీయడమే కాకుండా కుటుంబాలు, సమాజంపై కూడా తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతుందని తెలిపారు. ముఖ్యంగా యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి విద్య, ఉపాధి, క్రీడలు వంటి సానుకూల రంగాల్లో తమ ప్రతిభను చాటాలని సూచించారు. అనంతరం గ్రామస్తులతో మాదకద్రవ్యాల నిర్మూలన ప్రతిజ్ఞ చేయించి, మత్తు పదార్థాల వినియోగాన్ని అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. మాదకద్రవ్యాల రహిత సమాజ నిర్మాణానికి ప్రజలందరి సహకారం అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, స్థానిక ప్రజలు, పోలీసు సిబ్బంది పాల్గొని మాదకద్రవ్యాల నిర్మూలనకు తమ మద్దతును ప్రకటించారు. అధికారులు ప్రజలను అప్రమత్తంగా ఉండి మాదకద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగంపై సమాచారం అందించాలని కోరారు.

## ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తా

సంస్థాన్ నారాయణపురం, జూన్ 22 విజన్ ఆంధ్ర:




నారాయణపురం మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్, ఇంటర్మీడియట్ కళాశాలలో చదివే విద్యార్థుల సౌకర్యార్థం 30 లక్షల విలువైన స్కూలు బస్సును ఇ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ అధినేత ఇరుగుదిండ్ల భాస్కర్ తన స్వంత ఖర్చుతో కొనుగోలు చేసి సోమవారం పాఠశాల ఆవరణలో ప్రారంభించారు. మండలంలోని పలు గ్రామాల నుండి వచ్చే విద్యార్థుల కోసం పాఠశాల ఉపాధ్యాయ బృందం అడిగిన వెంటనే బస్సు సౌకర్యాన్ని కల్పించారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ విద్యార్థులంతా అత్యుత్తమ ఫలితాలు సాధించిన రోజు తనకు నిజమైన సంతోషం కలుగుతుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివిన ఎంతోమంది సమాజంలో ఉన్నత స్థాయిలో ఉన్నారని వారిని ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు తమ భవిష్యత్తును తీర్చి దిద్దుకోవాలని అన్నారు. పాఠశాలలో విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తానని హామీ ఇచ్చారు. ప్రైవేటు పాఠశాలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో అన్ని వసతులతో విద్యను బోధిస్తున్నారని పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని తల్లిదండ్రులకు సూచించారు. తమ పాఠశాల విద్యార్థుల కోసం అడిగిన వెంటనే బస్సును ఏర్పాటు చేసిన భాస్కర్ కు ఉపాధ్యాయులు, విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ దీపాజోషి, ఉపసర్పంచ్ పల్లె మల్లారెడ్డి, వార్డు సభ్యులు పట్నం బాలకృష్ణ, వెంకటేశం, ఫౌండేషన్ సభ్యులు, మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు, వివిధ గ్రామాల ప్రజలు, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## అతిధి ఆధ్యాపక పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

**మిర్యాలగూడ, జూన్ 22 (విజన్ ఆంధ్ర):** దామరచర్ల మండల పరిధిలోని బొత్తలపాలెం ఆదర్శ పాఠశాలలో అతిధి ఆధ్యాపక పోస్టు దరఖాస్తుల ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ పోతురాజు నరహరి ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా పిజిటి ఎకనామిక్స్ బోధించుటకు ఎంఏ ఎకనామిక్స్ మరియు బిఎడ్ లో అర్హతతో అనుభవం కలిగిన అభ్యర్థులు ఈనెల 25 వ తేదీలోపు పాఠశాలలో నిర్వహించే టీచింగ్ డెమోకు, ధ్రువపత్రాల పరిశీలనకు హాజరుకావాలని తెలియజేశారు.

## వేముల వీరేశం చిత్రపటానికి పాలాభిషేకం...

రామన్నపేట జూన్ 22(విజన్ ఆంధ్ర )



రామన్నపేటలో ఆదాని అంబుజా సిమెంట్ కంపెనీ ఏర్పాటు కాకుండా శాయశక్తుల కృషిచేసిన, నకిరేకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ వేముల వీరేశం చిత్రపటానికి, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం సుభాష్ సెంటర్ వద్ద, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం పట్టణ కేంద్రంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ, కాలుష్య కారకమైన అంబుజ సిమెంట్ పరిశ్రమ ఏర్పాటుకు వ్యతిరేకంగా రామన్నపేట, కోమ్మాయి గూడెం, సిరిపురం, వెల్లంకి, బోగారం, పెద్ద కాపార్తి మండల ప్రజలు, అఖిలపక్షాలు చేసిన ప్రజా పోరాటానికి, నకి ఎమ్మెల్యే వేముల వీరేశం అండాదండగా నిలబడి అంబుజ సిమెంట్ ఫ్యాక్టరీ ఏర్పాటు కాకుండా అడ్డుకున్నారని వారుఅన్నారు. ఇప్పుడు రామన్నపేట ప్రజలు ఊపిరి పీల్చుకున్నారని, మాకు ప్రధాన నాయకులు ఉన్నారని ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారని వారన్నారు. ఈ కార్యక్రమంలో, పట్టణ సర్పంచ్ గరిక సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, జినుకల ప్రభాకర్, గోదాసు పృథ్వీ రాజ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, ఎండి, జమీర్ధోన్, నాయకులు, జెల్లా వేంకటేశం, ఎండి, రెహాన్, ఎండి, అక్రమ్, సాల్వేరు అశోక్, వనం చంద్రశేఖర్, బోడ్డు సురేందర్ రావు, ఉప సర్పంచ్ మోటే రమేష్, మీర్జా బషీర్ బేగ్, గోదాసు శ్రీమాన్ నారయణ, ఎండి, నసార్, కోమ్ముశేకర్, మోటే మహేష్, కోమ్ము రామస్వామి, నకరకంటి సుదర్శన్, బండలింగస్వామి, మోటే శేఖర్, కోటాసుధాకర్, గోలుసులప్రాసాద్, తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 23 నుండి 30 వరకు రైతు వేదికలో విత్తనమేళా :ఏ ఓ ఋష్యేంద్రమణి

మిర్యాలగూడ, జూన్ 22 విజన్ ఆంధ్ర:



మిర్యాలగూడ మండల రైతాంగానికి ఈ నెల 23నుండి 30 వరకు మిర్యాలగూడ రైతు వేదికలో విత్తన మేళా నిర్వహించబ డుతుందని మండల వ్యవసాయాధికారిణి ఎం. ఋష్యేంద్ర మణి తెలిపారు. విత్తనమేళా లో వ్యవసాయ అవసరాల కోసం విత్తనాలు, ఉత్పత్తులు అందుబాటులో ఉంటాయన్నారు .ప్రభుత్వం సిఫారసు చేసిన 8 సన్న రకాల వరి విత్తనాలు, పప్పు దినుసుల విత్తనాలు, నూనె గింజల విత్తనాలు, కూరగాయల విత్తనాలు, నానో యూరియా, నానో డి.ఏ.పీ అందుబాటులో ఉంటుందని రైతు సోదరులు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, తమకు అవసరమైన విత్తనాలు, వ్యవసాయ ఉత్పత్తులను పొందాలన్నారు. ఈ నెల 23 నుండి జరిగే విత్తన మేళా ను రైతులు అందరూ ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలన్నారు. మేళాలో మిర్యాలగూడ అసిస్టెంట్ డైరెక్టర్ కె. జగదీశ్వర్ రెడ్డి తదితర అధికారులు పాల్గొంటారని తెలిపారు.

## మా కోలు మల్లయ్య దశదినకర్మకు హాజరైన కుంభం

భూదాన్ పోచంపల్లి మే 22 విజన్ ఆంధ్ర :



పోచంపల్లి మండల పరిధిలోని దంతూరు గ్రామానికి చెందిన జిల్లా యాదవ మహాసభ ఉపాధ్యక్షులు మా కోలు శ్రీనివాస్ తండ్రి మాకోలు మల్లయ్య (పాలమల్లయ్య) అనారోగ్యంతో మృతి చెందగా సోమవారం ఆయన దశదినకర్మకు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పాత మల్లేష్ యాదవ్ మండల అధ్యక్షులు ఉప్పునూతల వెంకటేష్ యాదవ్ సర్పంచ్లు గోరుగంటి సువర్ణ రవీందర్, చుక్క శివ శంకర్, మచ్చ శ్రీనివాస్, మండల నాయకులు మన్నె వెంకట్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి బోదాస్ చిన్న ఈదయ్య, పాల్గొన్నారు

## తల్లి కొడుకు అదృశ్యం

**మిర్యాలగూడ, జూన్ 22 (విజన్ ఆంధ్ర):**





తల్లి కొడుకు అదృశ్యమైన సంఘటన మిర్యాలగూడ పట్టణంలోని వన్ టౌన్ పరిధిలో చోటు చేసుకుంది. పట్టణ వన్ టౌన్ సీఐ నాగభూషణం రావు తెలియజేసిన వివరాల ప్రకారం, పట్టణంలోని సుందర్ నగర్ కు చెందిన కొమెర అలివేలు, ఆమె కుమారుడు కొమెర మోహన్ కుమార్ తిరువూరు ఆదివారం నాడు మధ్యాహ్నం సుమారు 3.00 గంటల సమయంలో ఇంట్లో తన భర్త అయినా కొమెర చంద్రుతో గొడవపడి అట్టి మహిళ తన కొడుకుని తీసుకొని ఎక్కడికో వెళ్ళిపోయిందని, దాంతో వారు చుట్టుపక్కల మరియు బంధువుల ఇళ్ళల్లో వెతికినా కూడా వారి ఆచూకీ లభించలేదని, దాంతో ఆ మహిళ యొక్క కుమార్తె అయిన కొమెర ఉష యొక్క ఫిర్యాదు మేరకు వన్ టౌన్ పోలీస్ స్టేషన్ నందు తల్లిడ కొడుకు అదృశ్యమైనట్లు కేసు నమోదు చేయడం జరిగిందని, కనపడకుండా పోయిన ఇద్దరి గురించి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలియజేశారు. మహిళ ఇంట్లో నుంచి బయటకు వెళ్ళేటప్పుడు చిలకపచ్చ రంగు చీర ధరించి ఉన్నది, ఎత్తు సుమారు 5.2 అడుగులు కలిగి, చామన చాయ రంగులో ఉంటుందని మరియు కొమెర మోహన్ కుమార్ ఇంట్లో నుండి వెళ్లేటప్పుడు లైట్ బ్లూ కలర్ టీషర్టు ధరించి ఉన్నాడని మరియు ఎత్తు సుమారు 5.3 అడుగులు కలిగి చామన చాయ్ రంగులో ఉంటాడు కావున వీరి యొక్క సమాచారం తెలిసిన వారు వెంటనే వన్ టౌన్ పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించాలని తెలియజేశారు. ఆచూకి తెలిసిన వారు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు సీఐ:8712670149,ఎస్ఐ 9912663720, 9948891253.

## బడికి బస్సును అందజేసిన ఈ ఎల్ వి భాస్కర్..

**గట్టుప్పల్, జూన్ 22 (విజన్ ఆంధ్ర )**




ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం ఈఎల్వీ ఫౌండేషన్ మరోసారి తన సామాజిక బాధ్యతను చాటుకుంది. విద్యార్థుల రవాణా సౌకర్యార్థం నల్గొండ జిల్లా గట్టుపల్ జిల్లా పరిషత్ పాఠశాల కు 30 లక్షల సొంత నిధులతో విరాళంగా బస్సును పాఠశాలకు అందజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఈఎల్వీ ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.విద్య, ఉద్యోగం, ఉపాధి అవకాశాల కల్పనే తన జీవిత లక్ష్యమని భాస్కర్ పేర్కొన్నారు. కార్పొరేట్ విద్యాసంస్థలకు ఏమాత్రం తీసిపోని విధంగా నేడు ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుబాటులో ఉందని తెలిపారు. ప్రభుత్వ బడుల బలోపేతానికి తమ ఫౌండేషన్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని స్పష్టం చేశారు."గుడికి చేసిన సహాయం పుణ్యాన్ని ఇస్తే, బడికి చేసిన సహాయం సమాజానికి వెలుగునిస్తుంది. విద్యార్థుల భవిష్యత్తు కోసం చేసే సేవ ఎప్పటికీ గుర్తుండిపోతుంది" అని ఆయన అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా విద్యను అభ్యసించేందుకు ఈ బస్సులు ఉపయోగపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.అలాగే బడి ఈడు పిల్లలందరినీ తప్పనిసరిగా పాఠశాలలకు పంపాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. విద్య ద్వారానే సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందని, ప్రతి చిన్నారికి విద్య హక్కుగా అందేలా అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ప్రభుత్వ పాఠశాలలకు రెండు బస్సులను అందజేసిన ఈఎల్వీ ఫౌండేషన్ సేవలను ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు ప్రశంసించారు. విద్యారంగంలో ఫౌండేషన్ చేస్తున్న సేవలు ఆదర్శప్రాయమని కొనియాడారు. ఈ సందర్భంగా భాస్కర్‌ను ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కర్నాటి వెంకటేశం, మాజీ వైస్ ఎంపీపీ అవ్వారి శ్రీనివాస్, ఎంఈఓ అమృతా దేవి, ఫౌండేషన్ నాయకులు ఇరుగదిండ్ల అశోక్,సర్పంచ్ లు సింగం వెంకటేశం, పంకర్ల ప్రభాకర్, మాజీ ఎంపీటీసీ గొరిగి సత్తయ్య,ఫౌండేషన్ సభ్యులు వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల భవిష్యత్తుకై మానవత్వం చాటుకున్న నార్కట్ పల్లి పోలీసులు

### - పోలీసుల సేవను అభినందించిన డీజీపీ సీవీ ఆనంద్

**నార్కట్ పల్లి, జూన్ 22(విజన్ ఆంధ్ర ):**

ఈ నెల 21 న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన నీట్ పోటీ పరీక్షల కేంద్రం వద్ద పోలీస్ ల మానవత్వపు సేవలను సోషల్ మీడియా ద్వారా చూసి పోలీస్ బాస్ డీజీపీ సీవీ ఆనంద్ అభినందించారు.ఆదివారం మండలం లోని ఎల్లారెడ్డి గూడెం వద్ద గల మహాత్మా గాంధీ విశ్వ విద్యాలయం లో నిర్వహించిన నీట్ పోటీ పరీక్ష కేంద్రం వద్ద పోలీసులు విధులతో పాటు విద్యార్థుల భవిష్యత్తుకై మానవత్వం చూపినారు. పరీక్ష రాయడానికి వచ్చిన నీట్ అభ్యర్థులకు పరీక్ష కేంద్రం వద్ద తికమక పడుతుండగా గమనించిన నార్కెట్పల్లి ఎస్సై పందిరి విష్ణుమూర్తి వారికి సమయానికి పరీక్ష కేంద్రం కు చేరుకునేలా తమ వాహనాలలో, ద్విచక్ర వాహనం లపై అభ్యర్థులను చేరవేశారు. నార్కట్పల్లి మండలంలో పోలీసులే విద్యార్థులకు ఆలస్యం కాకుండా చేరవేస్తునటువంటి అరుదైన సంఘటనలు చోటుచేసుకోవడం తో సేవ చేస్తున్న ద్విచక్ర వాహనాలపై చేరవేసే వీడియోలను సోషల్ మీడియాలో హల్చల్ చేశారు. దీనితో నల్లగొండ కి చెందిన డాక్టర్ జయప్రకాశ్ రెడ్డి వి6 న్యూస్ లో ప్రసారమయ్యే వీడియోను డీజీపీ సీవీ ఆనంద్‌కు ట్యాగ్ చేయడంతో పోలీసుల సేవను డీజీపీ సీవీ ఆనంద్ అభినందించారు. అంతేకాకుండా వీరు అవార్డుకు అర్హులు" అంటూ ఎక్స్‌లో డిజిపి ప్రశంసించారు. అంతే కాకుండా సోషల్ మీడియా వేదికగా నార్కట్‌పల్లి పోలీసుల సేవలకు సర్వత్రా ప్రశంసలు వచ్చాయి..

**విధి నిర్వహణను కర్తవ్యం గా భావించాం : ఎస్ ఐ విష్ణుమూర్తి**

మండలం పరిధిలోని మహాత్మా గాంధీ యూనివర్సిటీ వద్ద నిర్వహించిన నీట్ పోటీ పరీక్ష కేంద్రం వద్ద విధి నిర్వహణతో పాటు విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని వారికి ఎటువంటి ఇబ్బంది కలగకుండా మా వంతుగా సహాయం చేశామని ఎస్సై విష్ణుమూర్తి తెలిపారు. మా సేవలను గుర్తించిన డిజిపి సోషల్ మీడియా ద్వారా ప్రశంసించడం చాలా ఆనందంగా ఉందన్నారు.

## లారీ కంటైనర్ మీద పడడంతో వ్యక్తి మృతి

**మిర్యాలగూడ, జూన్ 22 (విజన్ ఆంధ్ర):**



నిద్రిస్తున్న వ్యక్తి పైకి ఓ లారీ కంటైనర్ దూసుకెళ్లిన ఘటనలో కంటైనర్ మీద పడి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన నల్గొండ జిల్లా వేములపల్లి మండలంలో సోమవారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాదు వైపుకు వెళుతున్న ఓ మినీ కంటైనర్ వాహనం అదుపుతప్పి, మొదట రోడ్డు పక్కనే ఉన్న కరెంటు స్తంభాన్ని బలంగా ఢీకొట్టింది. ఆపై వేగం నియంత్రణ కాకపోవడంతో నేరుగా ఓ ఇంటిపైకి దూసుకుపోయింది. ఈ ప్రమాద సమయంలో ఇంటి ఆరుబయట నిద్రిస్తున్న పోల బోయిన వెంకన్న (49)అనే వ్యక్తిపై ఆ వాహనం పడడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న వేములపల్లి పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని, మృతదేహాన్ని మిర్యాలగూడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## చెస్ క్రీడల్లో ద్వితీయ బహుమతి సాధించిన టీనా

**వలిగొండ, జూన్ 22 (విజన్ ఆంధ్ర)**



ఇటీవల మేకల అభినవ్ జయంతి పురస్కరించుకొని నల్లగొండ ఇండోర్ స్టేడియంలో జిల్లా చెస్ అసోసియేషన్ గాంధీ గ్లోబల్ ఫ్యామిలి సంస్థ ఆధ్వర్యం లో నిర్వహించిన చెస్ క్రీడల్లో అండర్ 17 విభాగంలో వలిగొండకు చెందిన బి టీనా ఉత్తమ నైపుణ్యం సాధించి ద్వితీయ బహుమతి పొందారు. ద్వితీయ స్థానం సాధించిన టీనా కు నల్లగొండ జిల్లా పోలీస్ అధికారి శరత్ చంద్ర పవార్,చెస్ క్రీడల అసోసియేషన్ జిల్లా కార్యదర్శి కరుణాకర్ రెడ్డి చేతుల మీదుగా సోమవారం ప్రశంసా పత్రం,మెమంటో అందజేశారు.

## కొలానుపాక సోమేశ్వరాలయాన్ని స్మార్ట్ టెంపుల్‌గా తీర్చిదిద్దుతాం

### ఆలయ అభివృద్ధికి రూ.5 కోట్లు: మంత్రి జూపల్లి కృష్ణారావు

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో,జూన్ 22 (విజన్ ఆంధ్ర)**



ఆలేరు మండలం కొలానుపాక, గ్రామం లోని ప్రముఖ పుణ్యక్షేత్రం కొలానుపాక శ్రీ సోమేశ్వర స్వామివారిని పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సోమవారం సందర్శించి స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ చరిత్ర, పురావస్తు ప్రాధాన్యతను అధికారులు వివరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కొలానుపాక సోమేశ్వరాలయం తెలంగాణలో అత్యంత ప్రాచీన, చారిత్రక, ఆధ్యాత్మిక ప్రాధాన్యం కలిగిన దేవాలయాల్లో ఒకటని పేర్కొన్నారు. ఆలయాన్ని స్మార్ట్ టెంపుల్‌గా అభివృద్ధి చేస్తామని తెలిపారు. భక్తుల కు మెరుగైన సౌకర్యాలు, ఆధునిక మౌలిక వసతులు, పరిశుభ్రత, డిజిటల్ సేవలు కల్పించేలా చర్యలు చేపడతామని తెలిపారుప్రసిద్ధ పుణ్యక్షేత్రం కొలానుపాక సోమేశ్వరాలయ అభివృద్ధికి రూ.5 కోట్ల నిధులు కేటాయిస్తున్నట్లు మంత్రి ప్రకటించారు. ఈ నిధులతో ఆలయ పరిసరాల అభివృద్ధి, భక్తులకు అవసరమైన సౌకర్యాల కల్పన, పర్యాటక మౌలిక వసతుల విస్తరణ చేపట్టనున్నట్లు వెల్లడించారు. కొలానుపాకను ఆధ్యాత్మిక, వారసత్వ, పర్యాటక కేంద్రంగా మరింత అభివృద్ధి చేసి దేశ విదేశాల నుంచి వచ్చే భక్తులు, పర్యాటకులను ఆకర్షించేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు, పురావస్తు శాఖ సంచాలకులు డాక్టర్ అర్జున్‌రావు, ఆలయ అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం

**రామన్నపేట జూన్ 22(విజన్ ఆంధ్ర )**



మండలంలోనిజనంపల్లి గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన గంగిడ్ల రమేష్ అకస్మాత్తుగా మృతి చెందారు. విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ బండ సరోజ అంజిరెడ్డి, స్పందించి, మృతుని నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ విషాద సమయంలో బాధిత కుటుంబానికి తక్షణ సహాయంగా 5,వేలరూపాయాల ఆర్థిక సహాయం చేశారు.

## కేజీబీవీ కళాశాలలో ఐఐటీ, జేఈఈ తాత్కాలిక అధ్యాపకుల నియామకం

**పెన్ పహాడ్, జూన్ 22 ( విజన్ ఆంధ్ర):**

మండల కేంద్రంలోని కేజీబీవీ కళాశాల వైఐఐఓఈ నందు ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర విద్యార్థులకు ఐఐటీ , జేఈఈ ప్రత్యేక తరగతులు నిర్వహించేందుకు తాత్కాలిక అధ్యాపకుల (అవర్లీ బేస్డ్) నియామకానికి అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎస్.ఓ ఆసియా జబీన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కళాశాలలో ప్రతిరోజూ ఐఐటీ, జేఈఈ మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ తరగతులు బోధించడానికి అర్హులైన వారు ఈ నెల 23.06.2026 నుండి 25.06.2026 వరకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఎంపికైన అధ్యాపకులకు బోధనా సమయాన్ని బట్టి గంటకు రూ.650/- చొప్పున రెమ్యునరేషన్ చెల్లించనున్నట్లు పేర్కొన్నారు. అర్హత, ఆసక్తి గల అభ్యర్థులు మరిన్ని వివరాల కోసం 7702076193 ఫోన్ నంబర్‌లో సంప్రదించాలని ఆమె కోరారు.

## ప్రైవేట్ పాఠశాలల యజమాన్యం చేస్తున్న దోపిడిని అరికట్టాలి

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 22 విజన్ ఆంధ్ర**



పట్టణంలోని వివిధ ప్రవేట్ పాఠశాల ల యాజమాన్యం వారు చేస్తున్న దోపిడీ అధిక స్కూల్ ఫీజులు వారి స్కూల్ లోనే పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్కులు, స్టేషనరీ సమానులు, టై, బ్యాడ్జ్, షూస్ సాక్స్, స్కూల్ యూనిఫారం, ఇలా ప్రతిదీ వారి వద్దే కొనాలని వారు విద్యను ఒక వ్యాపారంగా చేస్తూ కొన్ని కోట్ల రూపాయల వ్యాపారం చేస్తున్నారు, దీనిని వ్యతిరేకించిన విద్యార్థుల తల్లి దండ్రులకు స్కూల్ అడ్మిషన్ ఇవ్వకుండా దౌర్జన్యం చేస్తున్నారు, వారి స్కూల్లలోనే చదువుకునేవారు ఎదిరిస్తే వారికీ టీ సి ఇవ్వకుండా బెదిరిస్తున్నారని ప్రజావాణిలో జిల్లా అదనపు కలెక్టర్ భాస్కర్ రావు కు జిల్లా విద్యాధికారి బిక్షపతికి ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిటీ ఆఫ్ ఇండియా జిల్లా అధ్యక్షులు కుకూటపు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేసి ఫ్రైవేట్ యజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు అదేవిధంగా వలిగొండ మండల కేంద్రానికి చదువుకోవడానికి వెళ్లాలంటే ఎదుల్లగూడెం గ్రామం నుండి బస్సు సౌకర్యం లేక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని వెంటనే ఎదుల్లగూడెం స్టేజి వద్ద ఆర్టీసీ ఆర్డినరీ మరియు ఎక్స్ ప్రెస్ బస్సులను ఆపే విధంగా చూడాలని సంబంధిత అధికారులను కోరారు ఈకార్యక్రమం లో జిల్లా,మహిళా అధ్యక్షురాలు ఇటికల లావణ్య, సెక్రటరీ బిజ్జాల శ్రీనివాస్, భువనగిరి పట్టణ మహిళా విభాగ అధ్యక్షురాలు రాళ్లబండి నాగరాణి, జిల్లా ఉపాధ్య క్షులు, జంపాల అంజయ్య, వలిగొండ పట్టణ మహిళా అధ్యాక్షురాలు ములుపొజు మాలతీ, ఆకుల రమేష్, చీఫ్ అడ్వైసర్ గోనె జ్ఞానేశ్వరి, సభ్యులు, రాజు, నగేష్, జావెద్, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## బోగారం గ్రామపంచాయతీ సిబ్బందికి రక్షణగా వ్యక్తిగత ప్రమాద బీమా

**రామన్నపేట, జూన్ 22 (విజన్ ఆంధ్ర )**



రామన్నపేట మండలంలోని గ్రామంబోగారంలో గ్రామ ప్రజలకు నిరంతరం సేవలందిస్తూ, పారిశుధ్య నిర్వహణలో కీలక పాత్ర పోషిస్తున్న గ్రామపంచాయతీ సిబ్బంది భద్రత కోసం, బోగారం గ్రామ సర్పంచ్ కునూ రు సాయి కుమార్ గౌడ్ ఒక గొప్ప నిర్ణయం తీసుకోని. పంచాయతీలో పనిచేస్తున్న సిబ్బంది అందరికీ ఆయన 15 లక్షల ఉచిత వ్యక్తిగత ప్రమాద బీమా (యాక్సిడెంటల్ ఇన్సూరెన్స్) చేయించారు. సోమవారం బోగారం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో సిబ్బందికి బీమా పత్రాలను, సర్పంచ్ కునూరు సాయి కుమార్ గౌడ్ స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ కునూ రు సాయి కుమార్ మాట్లాడుతూ, "ఎండనక, వాననక గ్రామ పారిశుధ్యం, నీటి సరఫరా, ఇతర అత్యవసర సేవల కోసం శ్రమిస్తున్న పంచాయతీ కార్మికుల ఆరోగ్య భద్రత, సంక్షేమం మా బాధ్యత. విధి నిర్వహణలో వారికి ఎలాంటి అవాంఛనీయ ప్రమాదం జరిగినా, వారి కుటుంబాలు రోడ్డున పడకుండా ఆర్థిక భరోసా కల్పించడానికే ఈ ప్రమాద బీమా చేయించడం జరిగిందాని, ఆయన అన్నారు. ఈసందర్భంగా సర్పంచ్ కునూరుసాయి కుమార్ మానవతా దృక్పథంపై బోగారం గ్రామపంచాయతీ సిబ్బంది కార్మికులు తీవ్ర హర్షం వ్యక్తం చేశారు. తమ కుటుంబాలకు పెద్ద దిక్కుగా నిలిచి, ఈ బీమా సౌకర్యం కల్పించినందుకు సర్పంచ్ కునూరు సాయి కుమార్ గౌడ్ కువారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో , పంచాయతీ కార్యదర్శి సుధా, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## పశుగ్రాస విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలి

**అడ్డగూడూరు, జూన్ 22 (విజన్ ఆంధ్ర) :**

రైతులు పశు గ్రాస విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలని అడ్డగూడూరు మండల పశు వైద్యాధికారి అనిల్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పశు గ్రాస విత్తనాలు కావలసిన రైతులు ఆధార్ కార్డు జిరాక్స్ తీసుకొని కార్యాలయానికి రావాలని అన్నారు.

## వేముల వీరేశంకు కృతజ్ఞతలు తెలిపిన కొమ్మాయిగూడెం సర్పంచ్

**రామన్నపేట, జూన్ 22 (విజన్ ఆంధ్ర )**



రామన్నపేట, కొమ్మాయిగూడెం ప్రజల నిరంతర కృషి చేసిన, ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం చూపిన ప్రత్యేక చొరవ ఫలితంగా అదానీ సంస్థ తన నిర్ణయాన్ని మార్చుకుందాని. శనివారం యాదాద్రి భువనగిరి కలెక్టరేట్‌లో జరిగిన ఉన్నతస్థాయి సమావేశంలో భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సమక్షంలో, రామన్నపేట ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దల సమక్షంలో అదానీ కంపెనీ ప్రతినిధులు, సిమెంట్ ఫ్యాక్టరీకి బదులుగా కాలుష్య రహిత లాజిస్టిక్ పార్క్ డ్రై పోర్ట్ ఏర్పాటు చేస్తామని, లిఖీత పూర్వకంగా ఆ లేఖలో స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కొమ్మాయి గూడెం సర్పంచ్ మారేపల్లి మల్లారెడ్డి, నకిరేకల్ లోప్రభుత్వ విప్ వేముల వీరేశంను మర్యాదపూర్వకంగా కలిసి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియ జేశారు. సిమెంట్ ఫ్యాక్టరీని ఇక్కడ నెలకొల్పకుండా అడ్డుకోవడంలో ఎమ్మెల్యే వేముల వీరేశం చూపిన చొరవ, రామన్నపేట ప్రాంత ప్రజలపై ఆయనకున్న ప్రేమ, బాధ్యత మరువలేనివని, సర్పంచ్ మారేపల్లి మల్లారెడ్డి కొనియాడారు .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు మోటే మారయ్య, ఉపసర్పంచ్ తీర్పాల ఐలయ్య, ఎర్ర శేఖర్, బాలగోని గణేష్, బోయపవార్డుల్లిశ్రీనువాస్, వార్డు సభ్యులు అశోక్, లింగస్వామి, శ్రీనివాస్,గురజాల మహేష్ రెడ్డి, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ద స్కూల్ ఆఫ్ వండర్ కిడ్స్ సీబీఎస్ఈ ప్రారంభోత్సవం

**బీబీనగర్, జూన్ 22 (విజన్ ఆంధ్ర)**



బీబీనగర్ మండల కేంద్రంలో హరిక హై స్కూల్ కరెస్పాండంట్ శ్రీనివాస్ రెడ్డి అధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన ద స్కూల్ ఆఫ్ వండర్ కిడ్స్ సీబీఎస్ఈ ని ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి మరియు బీబీనగర్ సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటీసీ గోలి నరేందర్ రెడ్డి,అంజనేయులు శర్మ, ఉప సర్పంచ్ గోలి నరసింహ రెడ్డి,వార్డు సభ్యులు ఆకుల రాజ్యలక్ష్మి రవిం దర్,కాసుల వరలక్ష్మి మహేష్ గౌడ్,పంజాల ప్రవీణ్ గౌడ్,దెవరుప్పల పృధ్వి రాజ్,రొడ్డ శ్రీనివాస్,మంగ అశోక్,కట్ట వినోద్,సోమ శివ కుమార్, నెల్లుట్ల శ్రీశైలం,ఆకుల దివ్య సాయి కుమార్,పిట్టల శ్యామల శ్రీనివాస్ ముదిరాజ్, బుర్రి సుదర్శన్,రవిందర్ రెడ్డి,ఎండీ.మోయిన్, ఉప్పలంచి శ్రీకాంత్, సదా నంద్ గౌడ్,గ్రామపెద్దలు,తల్లిదండ్రులు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**భూదాన్ పోచంపల్లి మే 22 విజన్ ఆంధ్ర:**

ఇంద్రియాల గ్రామానికి చెందిన ఇంద్రియాల క్షురాల యల్లయ్య (56) గత కొద్దిరోజులనుండి అనారోగ్యం తో బాధ పడుచు మరణించిన కుటుంబ సభ్యులను క్రాంతి యూత్ అధ్వర్యంలో అధ్యక్ష, కార్యవర్గము కుటుంబ సభ్యులు పరామర్శించి 25,000=00 రూపాయులు ఆర్థికసహాయము అందచేశారులి కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఇట్టి కార్యక్రమములో మాజీ సర్పంచ్ బండి కృష్ణ , అధ్యక్షులు మాకోలు రాజశేఖర్ , ఉపాద్యక్షులు బండి బుచ్చిబాబు , గౌరవ సభ్యులు బండి రవి , ఎర్ర లక్ష్మణ్ , గడ్డం శెట్టి ,ఉడుతల వాసుదేవ్ , ఎదునోజు జయప్రకాశ్ , నిరుడు నాగభూషన్ , చెక్క ప్రభాకర్ , బండి ఆనంద్ , ఉడు తల సాయి , ఉడుతల శివ , గడ్డం పవన్ , పెద్దలు ఎర్ర పెద్ద శంకరయ్య , నిరుడు నాగభూషన్ , పట్నం బుచ్చయ్య , బండి గోవర్ధన్ పాల్గొన్నారు

## డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి..

**నూతన్ కల్, జూన్ 22 మేజర్ న్యూస్:**



డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఎస్సై నాగరాజు కోరారు. సోమవారం అంతర్జాతీయ మత్తు పదార్థాల దుర్వినియోగం,అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు డ్రగ్స్ నిర్మూలనపై అవగాహన సదస్సు నిర్వహించి మాట్లాడారు. మత్తు పదార్థాల అలవాటు వల్ల కలిగే అనర్ధాలు,శారీరక,మానసిక ఆరోగ్యానికి వాటిల్లే ప్రమా దాల గురించి విద్యార్థులకు వివరించారు. ప్రతి ఒక్కరూ వ్యసనాలకు దూరంగా ఉంటూ ఆరోగ్యకరమైన డ్రగ్స్ లేని సమాజ నిర్మాణంలో భాగ స్వావ ములు కావాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు ఎల్లప్పుడూ డ్రగ్స్ వంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని,ఒకవేళ మీ పరిసర ప్రాంతాల్లో ఎవరైనా మత్తు పదార్థాల విక్రయాలు చేసినా, వినియోగానికి పాల్పడినా మీరు గమనించినట్లయితే వెంటనే తల్లిదండ్రులకు గాని, ఉపాధ్యాయులకు గాని,పోలీసులకు గాని తెలియజేయాలని,100 ,112 ,1908 నెంబర్లకు సమాచారం అందించాలని సూచించారు. ప్రతి పౌరుడు,విద్యార్థి,యువత డ్రగ్స్ నిర్మూలనకు ఒక సైనికుడిలా పనిచేయాలని,డ్రగ్స్ నిర్మూలనలో యాంటీ డ్రగ్స్ సోల్జర్ గా పేరు నమోదు చేసుకోవాలని,సెల్ఫీ స్టిక్ ను ప్రదర్శించి విద్యార్థులతో యాంటీ డ్రగ్స్ సోల్జర్ గా పేరు నమోదు చేయిం చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వర్షాకాలానికి ముందే కరీంగూడ పైప్‌లైన్‌కు రక్షణ కల్పించాలి

## బర్రె జహంగీర్ మాజీ మున్సిపల్ చైర్మన్

**యాదాద్రి భువనగిరి జిల్లా, జూన్ 22 విజన్ ఆంధ్ర బ్యూరో**



వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని భువనగిరి పట్టణానికి హైదరాబాద్ నుంచి హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్ ద్వారా సరఫరా అవుతున్న 5.70 ఎంఎల్‌డీ కృష్ణా మంచినీటి పైప్‌లైన్‌కు తక్షణమే రక్షణ చర్యలు చేపట్టాలని బర్రె జహంగీర్ మాజీ మున్సిపల్ చైర్మన్ అన్నారు సోమవారం, జిల్లా కలెక్టర్, అనురాగ్ జయంతి కి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు కు వినతిపత్రం అందజేసి అనంతరం ఆయన మాట్లాడుతూ కరీంగూడ వాగు వద్ద అక్రమ ఇసుక తవ్వకాల కారణంగా పైప్‌లైన్ పూర్తిగా బయటపడ పోయి తేలాడుతున్న పరిస్థితి నెలకొందన తెలిపారు. భారీ వర్షాల సమయంలో వాగు ఉధృతి పెరిగితే పైప్‌లైన్ దెబ్బతిని కొట్టుకుపోయే ప్రమాదం ఉందని, దీంతో భువనగిరి పట్టణంలో మంచినీటి సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడే అవకాశం ఉందని పేర్కొన్నారు. హైదరాబాద్ నుంచి వచ్చే నీటి ఒత్తిడి కారణంగా ఎయిర్ లీక్ ట్యాంక్ సామర్థ్యాన్ని మించి నీరు చేరి ఓవర్‌ఫ్లో అవుతూ ప్రతిరోజూ పెద్దఎత్తున తాగునీరు వృథా అవుతోందన్నారు. అదేవిధంగా పట్టణంలోని పలు ప్రాంతాల్లో పైప్‌లైన్ లీకేజీలను సకాలంలో మరమ్మతు చేయకపోవడంతో వేల లీటర్ల నీరు వృథా అవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాకాలానికి ముందే మున్సిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశం నిర్వహించి తీర్మానం చేయాలని, అవసరమైతే 15వ ఆర్థిక సంఘం నిధులను వినియోగించి పైప్‌లైన్‌కు రక్షణ గోడలు, మరమ్మతులు చేపట్టాలని కోరారు. హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్ అధికారులు, మున్సిపల్ యంత్రాంగం సమన్వయంతో తక్షణ చర్యలు తీసుకుని పట్టణ ప్రజలకు ఎలాంటి మంచినీటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు.

## గ్రామ అభివృద్ధి నా లక్ష్యం

**భూధాన్ పోచంపల్లి మే 22 (విజన్ ఆంధ్ర)**



ఇంద్రియాల గ్రామ అభివృద్ధి తమ లక్ష్యమని గ్రామ సర్పంచ్ దీరావత్ వెంకటేష్ నాయక్ అన్నారు . తను సర్పంచ్ గా గెలిచిన తర్వాత వచ్చిన గౌరవ వేతనం 32500/రూపాయలచెక్కును . పాఠశాల అభివృద ప్రధానోపాధ్యాయులఅందజేశారు. ఈయొక్క కార్యక్రమం లో మాజీ సర్పంచ్ బండి కృష్ణ గౌడ్ ఉప సర్పంచ్ రెవెళ్లి అశోక్ మాజీ ఎంపీటీసీ ఎదునోజు రాము.మొగిలిపాక గోపాల్ కుమ్మరి బుచ్చిబాబు వార్డ్ మెంబెర్స్. పెద్దిరెడ్డి యాదగిరి గరిసె జంగయ్య మహేందర్ పాల్గొన్నారు.

## పెంచిన ఎరువుల ధరలను తగ్గించాలని తహసిల్దార్‌కు వినతి పత్రం

**చిలుకూరు, జూన్ 22 (విజయ ఆంధ్ర)**



పెంచిన ఎరువుల ధరలు తగ్గించాలని అఖిలభారత రైతు సంఘం పిలుపుమేరకు తెలంగాణ రాష్ట్ర సూర్యాపేట జిల్లా అధ్యక్షులు దొడ్డ వెంకటయ్య ఆధ్వర్యంలో సోమవారం చిలుకూరు మండల తహసిల్దార్ కు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతు వ్యతిరేక విధానాలతో చేస్తున్న నిరంకుశ పాలనకు తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం పక్షాన రాష్ట్రవ్యాప్తంగా తహసిల్దార్ కార్యాలయాల్లో పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాలు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. పెంచిన ఎరువు ధరలు అలాగే పెట్రోల్ డీజిల్ ధరలు రైతులపై అదనపు భారం పడుతుందని అన్నారు. ఇటీవల ప్రవేశపెట్టిన యూరియా యాప్ ను వెంటనే తొలగించాలని దాని వలన రైతులు యూరియా అందక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మండిపడ్డారు. కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షుడుముక్క వీర బాబు, పుట్టపాక అంజయ్య, కట్టెకోల నారాయణ, ఉతులు పాల్గొన్నారు.

## నూతన గ్రామ కార్యదర్శి లావణ్యకు ఘన సన్మానం

**పెన్ పహాడ్, జూన్ 22 ( విజన్ ఆంధ్ర):**



మండలంలోని గాజుల మల్కాపురం గ్రామ పంచాయతీ నూతన కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన శివస్. లావణ్యకు గ్రామ పంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో సోమవారం ఘన సన్మానం జరిగింది. గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో సర్పంచ్ నాతాల వెంకటరెడ్డి, ఉప సర్పంచ్ సొంటి ఆంజనేయులు, వార్డు సభ్యులు ఆమెను శాలువాతో సత్కరించి, పూలమాలలతో అభినందనలు తెలియజే శారు.ఈ సందర్భంగా సర్పంచ్ నాతాల వెంకటరెడ్డి మాట్లాడుతూ.. గ్రామా న్ని ప్రగతి పథంలో నడిపించేందుకు, ప్రజా ఆకాంక్షలకు అనుగుణంగా పాలన అందించేందుకు నూతన కార్యదర్శి విధి నిర్వహణ విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ముఖ్యంగా గ్రామ అభివృద్ధి, మౌలిక సదుపాయాల మెరుగుదల, పరిశుభ్రత-పచ్చదనం, తాగునీటి సరఫరా, సంక్షేమ పథకాల సమర్థవంతమైన అమలు మరియు ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా ముందుకు సాగాలని కోరారు."గ్రామాభి వృద్ధే మా ధ్యేయం - ప్రజాసేవే మా లక్ష్యం" అనే నినాదంతో, ప్రజాప్రతి నిధులు అధికారుల ఉమ్మడి కృషితో గాజుల మల్కాపురం గ్రామాన్ని ఒక ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని ఈ సందర్భంగా పాలకవర్గం స్పష్టం చేసింది. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## బస్సు సౌకర్యం కల్పించాలని వినతి

**నడిగూడెం, జూన్ 22 (విజన్ ఆంధ్ర):**



నడిగూడెం మండలంలోని విద్యార్థులు, ఉద్యోగులు నిరు ద్యోగుల రవాణా ఇబ్బందు లను తొలగించేందుకు కోదాడ-కరివిరాల రూట్‌లో వెంటనే బస్సు సౌకర్యం కల్పిం చాలని కోరుతూ సోమవారం సూర్యాపేట జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్య క్ర మంలో అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా బాధితులు స్థాని కులు మాట్లాడుతూ.. నడి గూడెం మండలంలోని కరివి రాల మోడల్ స్కూల్‌కు, అలాగే నడిగూడెంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీ లకు నిత్యం వందలాది మంది విద్యార్థులు వస్తుంటారని తెలిపారు. అయితే, సరైన రవాణా సౌకర్యం లేకపోవడంతో విద్యార్థులు, వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలలో పనిచేసే ఉద్యోగులు, ఉపాధి కోసం వెళ్లే కార్మి కులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు,విద్యా ర్థులు, ప్రయాణికుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని కోదాడ-బరాకత్‌గూడెం-నడిగూడెం - కరివిరాల రూట్‌లో ప్రత్యేకంగా ఆర్టీసీ బస్సు సర్వీసులను నడపాలని వారు అధికారు లను కోరారు. బస్సు సౌకర్యం కల్పిస్తే విద్యాభ్యాసానికి, ఉపాధి అవకాశా లకు ఎంతో మేలు జరుగుతుం దని వివరించారు. ఈ సమస్యపై సానుకూ లంగా స్పందించిన అదనపు కలెక్టర్. సంబంధిత ఆర్టీసీ అధికారులతో మా ట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్ర మంలో మండల పరిధిలోని పలువురు విద్యార్థులు, స్థానికులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో విద్యార్థుల పాత్ర కీలకం

**నడిగూడెం, జూన్ 22 (విజన్ ఆంధ్ర):**



డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో విద్యార్థుల పాత్ర ఎంతో కీలకమని నడిగూడెం గ్రామ సర్పంచ్ దున్నా శ్రీనివాస్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో మత్తు పదార్థాల నిర్మూలనపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల చేత 'డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణం' కొరకు ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ.. విద్యార్థి దశ నుంచే క్రమశిక్షణను అలవర్చుకుని, నిర్దేశించుకున్న ఉన్నత లక్ష్యాల వైపు అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. డ్రగ్స్, గంజాయి, ఇతర మత్తు పదార్థాల బారిన పడి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మత్తు పదార్థాల నివారణకు, అక్రమ రవాణా కట్టడికి విద్యార్థులు, యువత తమ వంతు సహకారాన్ని అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ సరిత, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు, వ్యాయామ ఉపాధ్యాయులు నవీన్, అంగన్వాడీ టీచర్లు కవిత, సవిత, శకుంతల, కొండలమ్మ, స్వర్ణ కుమారి, పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## మండల నూతన అధ్యక్షుడిగా లాలూ నాయక్

**తిరుమలగిరి (సాగర్) జూన్22 ( విజన్ ఆంధ్ర) ;**



తిరుమలగిరి సాగర్ మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా సోమ వారం మండలంలోని ,తునికినూతల తండా కి చెందిన జటావత్ లాలూ నాయక్ ని కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ నియామక ఉత్తర్వులను జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ నాపై నమ్మకం ఉంచి మండల కాంగ్రెస్ అధ్యక్షుడుగా ఎన్నుకున్నం దుకు మాజీ సిఎల్పి నేత కుందూరు జానారెడ్డి, ఉమ్మడి నల్లగొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి, నాగార్జునసాగర్ నియోజకవర్గ శాసనసభ్యులు కుందూరు జయవీర్ రెడ్డి,మాజీ జడ్పి వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి,కాంగ్రెస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు పున్న కైలాస్, హాలియా మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి .మార్కెట్ వైస్ చైర్మన్ కంసాని చంద్రశేఖర్ యాదవ్‌కృతజ్ఞతలు తెలిపారు.వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం మండల నాయకులతో కలిసి మరింత కృషి చేస్తామని తెలిపారు.

## గట్టుప్పల్‌లో భూ అక్రమాలపై కలెక్టర్‌కు ఫిర్యాదు

**గట్టుప్పల్, జూన్ 22, (విజన్ ఆంధ్ర )**



గట్టుప్పల్ మండలంలో భూ సర్వేలు, పట్టాదారు పాస్ పుస్తకాల జారీ, రిజిస్ట్రేషన్లలో భారీ అక్రమాలు చోటుచేసుకుంటున్నాయని ఆరోపిస్తూ తహశీల్దార్ రాములు, ప్రైవేట్ సర్వేయర్ అశోక్ పై సమగ్ర విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని మాజీ జడ్పీటీసీ కర్నాటి వెంకటేశం జిల్లా కలెక్టర్ బడుగు చంద్రశేఖర్‌కు సోమవారం వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ, గట్టుప్పల్ గ్రామానికి ఆనుకుని ఉన్న ప్రభుత్వ భూములు, వ్యవసాయ భూములకు సంబంధించిన సర్వే ప్రక్రియలో తీవ్ర అవకతవకలు జరిగాయని ఆరోపించారు. సర్వే నంబర్--2లోని భూమికి సంబంధించి ప్రైవేట్ సర్వేయర్ బొడ్డుపల్లి అశోక్ తప్పుడు సర్వే నివేదిక రూపొందించి, అందులో 30 గుంటల మిగులు భూమి ఉన్నట్లు చూపించారని పేర్కొన్నారు. ఆ నివేదిక ఆధారంగా తహ శీల్దార్ కొందరు ప్రైవేట్ వ్యక్తులకు అనుకూలంగా వ్యవహరిస్తూ ప్రభుత్వ భూములను కట్టబెట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు.గతంలో ప్రభుత్వ భూమిగా నమోదైన సర్వే నంబర్--7 భూమిని తప్పుడు రికార్డులు, సర్వే నివేదికల ఆధారంగా సర్వే నంబర్--2లో భాగంగా చూపించి అక్రమాలకు పాల్పడుతున్నారని తెలిపారు. ఈ వ్యవహారంలో తహశీల్దార్, సర్వేయర్ కుమ్మక్కై ప్రభుత్వ భూములను ప్రైవేట్ వ్యక్తుల పేరిట మార్పేం దుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు.అలాగే సర్వే నంబర్లు 158, 159లో ఉన్న వ్యవసాయ భూములను ఇండ్ల ప్లాట్లుగా విక్రయించేందుకు అనుకూలంగా రిజిస్ట్రేషన్లు నిర్వహించి, నాలా ప్రొసీడింగ్స్ జారీ చేశారని ఆయన విమర్శించారు. వ్యవసాయ భూముల స్వరూపాన్ని మార్చి రియల్ ఎస్టేట్ వ్యాపారులకు లబ్ధి చేకూర్చే విధంగా అధికారులు వ్యవహరి స్తున్నారని ఆరోపించారు.మండలంలో జరుగుతున్న భూ అక్రమాలపై ఉన్నత స్థాయి విచారణ చేపట్టి, బాధ్యులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ భూములను పరిరక్షించాలని కలెక్టర్‌ను కర్నాటి వెంకటేశం కోరారు. ఈ ఫిర్యాదుపై జిల్లా కలెక్టర్ స్పందించి నిష్పక్షపాత విచారణ జరపాలని చెప్పారని మాజీ జెడ్పిటిసి వెంకటేశం తెలిపారు.

## డ్రగ్స్ నిర్మూలపైన విద్యార్థులకు అవగాహన.

**నాగార్జునసాగర్ ,జూన్ 22 (విజన్ ఆంధ్ర);**



నల్లగొండ జిల్లా, గుర్రంపోడ్ మండల కేంద్రంలోని కస్తూర్బ గాంధీ పాఠశా లలో స్థానిక పోలీసుల ఆధ్వర్యంలో డ్రగ్స్ పై అవగాహన కార్యక్రమం ఎస్ఐ వెంకన్న ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఎస్.ఐ వెంకన్న మాట్లా డుతూ డ్రగ్స్ వాడకం వల్ల సమాజంలో వచ్చే దుష్పరిణామాలు,ఆరోగ్య సమస్యల గురించి విద్యార్థులకు వివరించారు.చాలామంది యువత సర దాగా మొదలుపెట్టిన ఈ అలవాటు వ్యసనంగా మారి వారి భవిష్యత్తును నాశనం చేస్తుందని కాబట్టి విద్యార్థులు అవగాహన కలిగి ఉండి అప్రమ త్తంగా ఉండాలని విద్యార్థుల గురించి హితవు పలికారు.యువత దేశానికి పట్టుకొమ్మలని వారు మంచి ఆలోచనలు కలిగి ఉండాలని సమాజాభివృద్ధికి తద్వారా దేశ అభివృద్ధికి తోడ్పడాలని విద్యార్థులకు సూచించారు.ఒక వ్యక్తి డ్రగ్స్ కి అలవాటు అయితే మాన్పించడం చాలా కష్టమని డ్రగ్స్ వినియోగం వల్ల ఆ వ్యక్తి ఏం చేస్తాడో తనకే తెలియదని,మత్తులో నిద్రిస్తాడని,క్రూరమైన ఆలోచనలు కలిగి ఉంటాడని తెలియజేశారు.విద్యార్థులు తమ పరిసర ప్రాంతాల్లో ఎవరైనా డ్రగ్స్ వినియోగిస్తున్నట్టు అనుమానం వచ్చినా ,విక్రయిస్తున్నట్టు తెలిసిన పోలీసులకు 1908 ద్వారా సమాచారం అందివా లనిఅప్పుడు మాత్రమే డ్రగ్స్ రహిత సమాజం సాధ్యమవుతుందని అన్నారు. విద్యార్థులు,సామాన్య ప్రజలు పోలీసు వారికి తమ వంతు సహాయ, సహకారాలు అందించాలని సూచించారు.కుటుంబాలు ఆరోగ్యంగా ఉంటే సమాజం ఆరోగ్యంగా ఉంటుందని,సమాజం ఆరోగ్యంగా ఉంటేనే దేశం అభివృద్ధి పథంలో పయనిస్తుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఎస్.ఓ విజయ శ్రీ,టీచర్లు,కానిస్టేబుల్స్ మణికంఠ,నగేష్, సైదులు,రాము,విద్యార్థిని-విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవం

**బీబీనగర్, జూన్ 22 మేజర్ న్యూస్:**



తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చిన తరువాత ,రేవంతన్న ప్రభుత్వంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో దవాడి భాగ్యజ్యోతి సతీష్ ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వార మంజూరయిన ఇంద్రమ్మ ఇండ్ల నూతన గృహప్రవేశంలో పాల్గొన్నబీబీనగర్ సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్ .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆంజనేయులు శర్మ మాజీ ఎంపిటిసి గోలి నరేందర్ రెడ్డి ఉప్పసర్పంచ్ గోలీ నర్సింహ రెడ్డి వార్డు సభ్యులు సోమ శివకుమార్, నెల్లుట్ల శ్రీశైలం, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పిట్టల శ్రీనివాస్, రోడ్డు శ్రీనివాస్, కట్ట ప్రభాకర్, పొట్ట వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలి

**భువనగిరి జూన్ 22(విజన్ ఆంధ్ర):**




ప్రభుత్వ పాఠశాలల్లో సమస్యలను పరిష్కరించలని, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పూర్తిస్థాయిలో పాఠ్యపుస్తకాలు యూనిఫాంలో అందించాలని ,ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజులను నియంత్రించలని అనుమతులేని పాఠశాలలను ప్రైవేటు విద్యా సంవత్సరంలో విద్యాసంస్థలకు కొమ్ముకాస్తున్న జిల్లా విద్యాశాఖ అధికారిపై చర్యలు తీసుకోవాలని, విద్య హక్కు చట్టాన్ని ప్రకటి బందీగా అమలు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వేముల నాగరాజు లావుడియ రాజు అన్నారు. సోమవారం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయాన్ని ఎస్ఎఫ్ఐ యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ముట్టడి నిర్వహించడం జరిగింది. అనంతరం జిల్లా రెవెన్యూ అధికారి జయమ్మ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియ రాజు మాట్లాడుతూ..ప్రభుత్వం జూన్ 15 నాటికి ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల ందరికీ యూనిఫాంలు, పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్ తదితర సౌకర్యాలను అందజేస్తామని ప్రకటించింది. అయితే పాఠశాలలు ప్రారంభమై చాలా రోజులు గడిచినా ఇప్పటికీ విద్యార్థులకు యూనిఫాంలు పూర్తిస్థాయిలో అంద లేదు. పాఠ్యపుస్తకాలలో కూడా కొన్ని టైటిల్స్ అందుబాటులో లేవు. అలాగే మధ్యాహ్న భోజన పథకం అమలులో అనేక సమస్యలు కొనసాగు తున్నాయి. జిల్లాలో గత 45 సంవత్సరాల క్రితం కట్టిన భవనాలు పూర్తిగా చేరినాయి వర్షాకాలం వాన కురిస్తే పూర్తిగా కూలి విద్యార్థుల మీద విద్యార్థుల మీద ప్రమాదం జరిగే అవకాశాలున్నాయి ప్రభుత్వం వెంటనే స్పందించి నూతన భవనాలు నిర్మించాలని, జిల్లాలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయుల పోస్టులు భర్తీ చేయాలి సుమారు ఒక పాఠశాలలో 30 మందికి ఒకటే టీచర్ ను కేటాయించడం సరికాదు , ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు విద్యను వ్యాపారంగా మార్చాయి. పుస్తకాలు, నోట్‌బుక్స్, బెల్టులు, టైలు, షూలు, సాక్సులు తదితర వస్తువులను విద్యార్థులపై బలవంతంగా కొనుగోలు చేయిస్తున్నారు. పాఠశాలలకు ఆకర్షణీయమైన పేర్లు జోడించి ప్రచారం చేస్తూ నర్సరీ స్థాయి నుంచే లక్షలాది రూపాయల ఫీజులను వసూలు చేస్తున్నారు. ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజులను నియంత్రించే ప్రత్యేక చట్టాన్ని వెంటనే అమలు చేయాలని కోరుతున్నాము, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు వెంటనే యూనిఫాంలు, పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్ అందజేయాలి,మధ్యాహ్న భోజన పథకానికి నిధులు పెంచి నాణ్యమైన భోజనం అందించాలి, ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజులను నియంత్రించే చట్టాన్ని వెంటనే అమలు చేయాలి,పాఠశాలల ద్వారా పుస్తకాలు, యూనిఫాంలు తదితర వస్తువుల బలవంతపు విక్రయాలను అరికట్టాలి, ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేయడానికి ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలి. ప్రభుత్వ పాఠశాలను ప్రభుత్వ పాఠశాలలను జిల్లా విద్యాశాఖ అధికారులు తనిఖీలు చేయాలని ఎస్ఎఫ్ఐ గా డిమాండ్ చేయడం జరుగుతుంది .ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ నాయకులు హిందువు రాణి, జిల్లా ఉపాధ్యక్షులు ఈర్ల రాహుల్, సహాయ కార్యదర్శిలు తిగుల్ల శ్రీనివాస్, పుట్టల ఉదయ్, జిల్లా కమిటీ సభ్యులు నేహాల్,ప్రసన్న, అక్షిత,నరేందర్,అరవింద్,వరుణ్, పాల్గొన్నారు.

## కాంటాక్ట్ విధానం రద్దు చేయాలి

**భువనగిరి జూన్ 22(విజన్ ఆంధ్ర):**



రాష్ట్ర ప్రభుత్వం కాంటాక్ట్ విధానం రద్దు చేసి మున్సిపల్ కాంటాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలి తెలంగాణ మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి పాండు అన్నారు. సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ కాంటాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించినారు. ఈ సందర్భంగా దాసరి పాండు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కారం చేయడంలో నిర్లక్ష్యంగా ఉన్నదని ఏళ్ల తరబడిగా మున్సిపల్ కాంటాక్ట్ కార్మికులుగా మున్సిపల్ పట్టణాలను శుభ్రం చేసి ప్రజల ఆరోగ్యాలను కాపాడుతున్న మున్సిపల్ కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేయాలని కాంట్రాక్టు విధానం రద్దు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చేముందు మున్సిపల్ కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కారం చేసి కనీస వేతనాలు కార్మిక చట్టాలు సౌకర్యాలు రిటైర్మెంట్ బెనిఫిట్స్ లాంటి సమస్యలు పరిష్కారం చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు అవుతున్న ఏ ఒక్క సమస్య పరిష్కారం చేయలేదని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి చిత్తశుద్ధి లేదని వెంటనే అధికారంలోకి వచ్చే ముందు ఇచ్చిన హామీలు అమలు చేస్తూ కార్మికులకు పెరుగుతున్న ధరలకు అనుకూలంగా వేతనాలు పెంచాలని రెగ్యులర్ గా వేతనాలు ఇవ్వాలని బెనిఫిట్స్ ఇవ్వాలని ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని ఇందిరమ్మ ఇల్లు కట్టుకోవడానికి రుణ సౌకర్యం కల్పించాలని యూనిఫాం పనిముట్లు అధికారుల వేధింపులు ఆపాలని ,కార్మికులందరికీ గుర్తింపు కార్డులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన లేనియెడల కార్మికులను సమీకరించిన ఆందోళన చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు మాయ కృష్ణ మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు రామచందర్ ,ఎల్లయ్య, రవి ,కొండయ్య ,బిక్షపతి, లక్ష్మమ్మ ,లింగమ్మ ,శోభ, రోజా శ్యామల యాదమ్మ వరమ్మ , పాల్గొన్నారు.

## డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యం

**పెన్ పహాడ్, జూన్ 22( విజన్ ఆంధ్ర):**




మండల పరిధిలోని లింగాల గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో సోమవారం పోలీసుల ఆధ్వర్యంలో గంజాయి, డ్రగ్స్ నిర్మూలనపై విద్యార్థులకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. అంతర్జాతీయ మత్తు పదార్థాల వ్యతిరేక, అక్రమ రవాణా నిరోధక దినోత్సవం సందర్భంగా, జిల్లా ఎస్పి నరసింహ ఐపిఎస్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పెన్ పహాడ్ సబ్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ.. విద్యార్థులను చైతన్యవంతం చేసేందుకు మండల వ్యాప్తంగా వారం రోజుల పాటు మత్తుపదార్థాల వ్యతిరేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. విద్యార్థి దశ నుంచే గంజాయి లాంటి వ్యసనాలకు దూరంగా ఉంటూ, కేవలం చదువు, క్రీడలపైనే దృష్టి సారించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పిలుపునిచ్చారు. మత్తుపదార్థాల వల్ల కలిగే శారీరక, మానసిక నష్టాలను వివరించిన ఆయన, వీటిని విక్రయించినా లేదా రవాణా చేసినా చట్టపరంగా కఠినమైన శిక్షలు ఉంటాయని హెచ్చరించారు. ఎవరైనా మత్తుపదార్థాలు విక్రయిస్తున్నట్లు తెలిస్తే వెంటనే పోలీసులకు డయల్ 100, 112 లేదా 1908 నంబర్లకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను పూర్తిగా రహస్యంగా ఉంచుతామని స్పష్టం చేశారు. అనంతరం మత్తుపదార్థాల రహిత సమాజ స్థాపనకు కృషి చేస్తామని విద్యార్థులందరూ కలిసికట్టుగా ప్రతిజ్ఞ చేశారు. ప్రత్యేక ఆకర్షణగా 'యాంటీ డ్రగ్స్ సోల్జర్' సెల్ఫీ స్టిక్ కార్యక్రమంలో భాగంగా పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన 'యాంటీ డ్రగ్ సోల్జర్' సెల్ఫీ స్టిక్ విద్యార్థులను ఎంతగానో ఆకట్టుకుంది. తామంతా మాదకద్రవ్యాల నిర్మూలన సైనికులుగా ఉంటామని ప్రకటిస్తూ విద్యార్థులు సెల్ఫీ స్టిక్ వద్ద ఉత్సాహంగా ఫోటోలు దిగి, తమ పేర్లను నమోదు చేసుకున్నారు. ఈ సదస్సులో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎండి జమల్ షరీఫ్, ఉపాధ్యాయ బృందం, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## దేవాదాయ శాఖ డైరెక్టర్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన భువనగిరి సామాజిక కార్యకర్తలు

**భువనగిరి, జూన్ 22(విజన్ ఆంధ్ర):**



యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ గా పనిచేసి, ఇటీవల తెలంగాణ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ డైరెక్టర్ గా పదోన్నతి పై వెళ్ళిన ఎం. హనుమంతరావు ను సోమవారం హైదరాబాద్ లోని కార్యాలయంలో భువనగిరి కి చెందిన సామాజిక కార్యకర్తలు బర్రె సుదర్శన్, నల్ల కృష్ణ లు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శాలువా, మెమెంటో లతో ఎండోమెంట్ డైరెక్టర్ ఎం. హనుమంతరావు ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్సీ/ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బర్రె సుదర్శన్ మాట్లాడుతూ దేవాదాయ ధర్మాదాయ శాఖ పరిధిలో పనిచేస్తున్న , ముఖ్యంగా యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం లో పనిచేస్తున్న ఎస్సీ/ ఎస్టీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని, పదోన్నతి విషయంలో పారదర్శకత పాటించాలని బర్రె సుదర్శన్ డైరెక్టర్ ను కోరారు. ఈ సందర్భంగా డైరెక్టర్ హనుమంతరావు ఆత్మీయంగా ఆహ్వానించారని, దేవాదాయ ధర్మాదాయ శాఖలో పనిచేస్తున్న ఉద్యోగులు ముఖ్యంగా ఎస్సీ/ ఎస్టీ ల సమస్యలను సత్వరమే పరిష్కరిస్తానని హామీ ఇచ్చినట్లు బర్రె సుదర్శన్ మీడియాతో తెలిపారు.

## మత సామరస్యానికి ప్రతీకలు దేవాలయాలు

**చిలుకూరు జూన్ 22: (విజన్ ఆంధ్ర)**



మతసామ్రాస్యానికి ప్రతీ కలు దేవాలయాలని కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. చిలుకూరు మండలంలోని చెన్నారిగూడెం గ్రామంలో సోమవారం సాయిబాబా దేవాలయ పునః ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి ఆయన మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా ముస్లిం బాబా ను ప్రతిష్టించి దేవునిగా ఆరాధించడం మతసామరస్యానికి ప్రతిక అని కమిటీ సభ్యులను కొనియాడారు. అన్నదాన కార్యక్రమంలో చురుకుగా పాల్గొంటున్న యువతీ యువకులను, గ్రామస్తుల అభినందించారు. దేవాలయ అభివృద్ధికి ఎల్లవేళల కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తదనంతరం కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు అక్కినపల్లి జానకి రామాచారి, గ్రామ శాఖ అధ్యక్షులు పుట్టపాక లింగరాజు, బిఆర్ఎస్ గ్రామ నాయకులు గంట శీను, పుట్టపాక కొండయ్య, జోనబోయిన బిక్షం, కమిటీ సభ్యులు కమతం బుచ్చమ్మ, లక్ష్మి , సంపతి వెంకన్న, కోటయ్య గ్రామ పెద్దలు, యువతి యువకులు పాల్గొన్నారు.

## నూతన విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయించిన కౌన్సిలర్

**భువనగిరి, జూన్ 22(విజన్ ఆంధ్ర):**



22 వార్డులో పలు చోట్ల విద్యుత్ దీపాలు వెలగడం లేదని వాటి స్థానంలో కొత్త లైట్లు చేయాలని మూడు రోజుల క్రితం కమిషన్ కి వినతిపత్రం ఇచ్చిన వెంటనే స్పందించిన అధికారులు నూతన 72 వాట్స్ లైట్లను ఏర్పాటు చేయడం జరిగింది అని అన్నారు.. వెంటనే స్పందించి త్వరితగతిన లైట్లు ఏర్పాటు చేసినందుకు వార్డు ప్రజల తరపున కమిషనరు కి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

# అభివృద్ధిని చూసి ఓర్వలేకనే ఈ దుర్మార్గం

**కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఇమ్మడి దశరథ గుప్తా**

**ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య శంకుస్థాపన చేసిన శిలాఫలకం ధ్వంసం**




గుండాల, జూన్ 22 (విజన్ ఆంధ్ర):గుండాల మండలంలో ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఇటీవల శంకుస్థాపన చేసిన అభివృద్ధి పనులకు సంబంధించిన శిలాఫలకాన్ని గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేయడం తీవ్ర కలకలం రేపింది. ప్రజల అభివృద్ధి కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను అడ్డుకునేందుకు కొందరు దురుద్దేశపూర్వకంగా ఈ చర్యకు పాల్పడ్డారని కాంగ్రెస్ నాయకులు మండిపడ్డారు.ఈ ఘటనపై స్పందించిన కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఇమ్మడి దశరథ గుప్తా మాట్లాడుతూ, నియోజకవర్గంలో ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య నాయకత్వంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తోందని తెలిపారు. ఆ అభివృద్ధిని చూసి రాజకీయంగా తట్టుకోలేని కొందరు వ్యక్తులు శిలాఫలకాన్ని ధ్వంసం చేసిప్రజాస్వామ్య విలువలనుఅవమానపరిచారని ఆరోపించారు.ప్రజల సౌకర్యార్థం చేపట్టిన అభివృద్ధి పనులను అడ్డుకోవాలని చేసే కుట్రలను ప్రజలు గమనిస్తున్నారని, ఇటువంటి చర్యలను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోందని పేర్కొన్నారు. శిలాఫలకాన్ని ధ్వంసం చేసిన వారిని వెంటనే గుర్తించి చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను కోరారు. ఈ ఘటనతో స్థానిక కాంగ్రెస్ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ, అభివృద్ధి కార్యక్రమాలకు ఆటంకం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశాయి. ప్రజా ధనంతో చేపడుతున్న అభివృద్ధి పనులపై విధ్వంసక చర్యలకు పాల్పడటం మంచిది కాదని నాయకులు హెచ్చరించారు.

# రెవెన్యూ అధికారుల క్షేత్రస్థాయి పరిశీలన!

**పెన్ పహాడ్, జూన్ 22 ( విజన్ ఆంధ్ర):**

ఇటీవల వీచిన ఈదురు గాలులకు మండల పరిధిలోని దుబ్బ తండా గ్రామంలో భారీ నష్టం వాటిల్లింది. ఈ గాలుల ధాటికి గ్రామంలోని పలువురి ఇళ్లపై ఉన్న రేకులు కొట్టుకుపోయి, ఇళ్లు పాక్షికంగా ధ్వంసమయ్యాయి.బాధిత ఇళ్లను సోమవారం రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ అజీజ్, గ్రామ పరిపాలనా అధికారి మధుతో కలిసి గ్రామంలో పర్యటించి బాధితులను పరామర్శించారు. జరిగిన నష్టంపై పూర్తి వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, నష్టానికి సంబంధించిన సమగ్ర నివేదికను తయారు చేసి, తదుపరి సహాయం కోసం ఉన్నతాధికారులకు పంపుతామని తెలిపారు.ఈ పరిశీలన కార్యక్రమంలో స్థానికులు భాస్కర్, ప్రవీణ్, పావని తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల ఆభివృద్ధే లక్ష్యం

**పాలకవీడు, జూన్ 22 (విజన్ ఆంధ్ర)**



హుజూర్ నగర్ నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత, రాష్ట్ర భారీ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి నాయకత్వంలో పాలకవీడు మండలంలోని అన్ని గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నామని మాజీ ఎంపీపీ భూక్యా భూపాల్, మాజీ జెడ్పిటిసి మాలోత్ మోతిలాల్ నాయక్, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బెల్లంకొండ నరసింహారావు లు అన్నారు. సోమవారం మండలంలోని కోమటికుంట గ్రామంలో రూ 5 లక్షల నిధులతో చేపడుతున్న సిసి రోడ్డు పనులను ప్రారంభించిన సందర్భంగా మాట్లాడారు. పాలక వీడు మండల అభివృద్ధికి మంత్రి ఉత్తమ్ ఇప్పటికే 500 కోట్ల రూపాయలు మంజూరు చేశారని , మరిన్ని నిధులతో రాష్ట్రానికే ఆదర్శ మండలంగా తీర్చి దిద్దుతారన డంలో ఎటువంటి సందేహం లేదన్నారు. కార్యక్రమంలో కోమటికుంట, చెరువు తండా, జాన్ పహాడ్ గ్రామాల సర్పంచ్ లు వడిత్య సునీత లక్ష్మణ్, లక్ష్మీ సైదా, కవితా కిరణ్, ఉప సర్పంచ్ మాధవి బుచ్చయ్య,కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు నాగరాజు ,శ్రీను నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌ను వీడి కారెక్కిన మాజీ జవాన్

పెన్ పహాడ్, జూన్ 21 ( విజన్ ఆంధ్ర )




సూర్యాపేట నియోజకవర్గ మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి సమక్షంలో పెన్‌పహాడ్ మండలం నాగులపహాడ్ గ్రామానికి చెందిన మాజీ జవాన్ ఏపూరి నాగేష్‌తో పాటు ఆయన అనుచర వర్గం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి జగదీష్ రెడ్డి, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గులాబీ కండువాలు కప్పి వారిని పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.పార్టీలో చేరిన వారిలో కాంగ్రెస్ పార్టీకి చెందిన మీసాల రమేష్, ఒగ్గు సైదులు, మామిడి నాగరాజు, మీసాల నవీన్, మీసాల నాగరాజు, మామిడి రమేష్, మీసాల శ్రీనివాస్, మీసాల బాలగోపి, కొండ గణేష్, ఆడెపు సైదులు తదితరులతో పాటు మరో 20 మంది కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్ఎస్‌లో చేరారు.ఈ కార్యక్రమం పెన్‌పహాడ్ మండల ఉపాధ్యక్షుడు, నాగులపహాడ్ గ్రామ శాఖ అధ్యక్షుడు కొండ జానకిరాముడు ఆధ్వర్యంలో నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నెమ్మాది భిక్షం, మండల పార్టీ అధ్యక్షుడు దొంగరి యుగంధర్, సింగిల్ విండో చైర్మన్ నాతాల జానకిరామ్ రెడ్డి, రాష్ట్ర నాయకులు మండాది నాగేష్, పరెడ్డి సీతారాం రెడ్డి, నాగులపహాడ్ గ్రామ సర్పంచ్ సంకరమద్ది నిరంజన్ రెడ్డి, ఉపసర్పంచ్ రాయి రమేష్, వార్డు సభ్యుడు కొండ గోవర్ధన్, నంద్యాల వెంకట్ రెడ్డి, రాయల శ్రీనివాస్, సంకరమద్ది మధుసూదన్ రెడ్డి, పోగుల జానీ, కుకటపు నాగరాజు, కొండ నాగయ్య తదితర బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రైవేట్ స్కూల్ బస్సుకు గ్రామస్తుల అడ్డుకట్ట

## "ప్రైవేట్ పాఠశాల వద్దు -ప్రభుత్వ పాఠశాల ముద్దు" నినాదాలతో గంగాపురంలో వినూత్న నిరసన

**గుండాల, జూన్ 22 (విజన్ ఆంధ్ర):**




ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడంతో పాటు విద్యార్థుల చేరికలను పెంచే లక్ష్యంతో గుండాల మండలం గంగాపురం గ్రామంలో గ్రామస్తులు, పంచాయతీ పాలకవర్గ సభ్యులు ప్రైవేట్ స్కూల్ బస్సును అడ్డుకుని వినూత్న నిరసన చేపట్టారు. "ప్రైవేట్ పాఠశాల వద్దు -- ప్రభుత్వ పాఠశాల ముద్దు" అనే నినాదాలతో ప్రభుత్వ విద్య ప్రాధాన్యతను చాటిచెప్పారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కాళీ మంజుల ఆంజనేయులు మాట్లాడుతూ, గ్రామ ప్రజలు మరియు దాతల సహకారంతో ప్రభుత్వ పాఠశాలను కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. పాఠశాలకు రంగులు వేయడం, ఆకర్షణీయమైన చిత్రాలు గీయించడం, విద్యార్థులకు అవసరమైన సకల సౌకర్యాలు కల్పించడం జరిగిందన్నారు.తల్లిదండ్రులు అప్పులు చేసి తమ పిల్లలను ప్రైవేట్ పాఠశాలల్లో చేర్పించకుండా, ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు ఉచిత పాఠ్యపుస్తకాలు, రాతపుస్తకాలు, వర్క్‌బుక్స్, యూనిఫాంలు, మధ్యాహ్న భోజనం వంటి అనేక సంక్షేమ పథకాలు అందుబాటులో ఉన్నాయని వివరించారు.ప్రభుత్వ పాఠశాలలను మరింత బలోపేతం చేయడానికి ప్రతి గ్రామస్తుడు భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ విద్యాభివృద్ధికి గ్రామస్థాయిలో ఇలాంటి కార్యక్రమాలు ఆదర్శంగా నిలుస్తాయని పలువురు అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ధారా సైదులు, వార్డు సభ్యులు గొల్లపల్లి సురేష్, కాళీ సుమలత శ్రీను, అల్వాల రమా రవి, పింగళి విజయ్ భాస్కర్ రెడ్డి, సూరారపు విక్రం, దూదిగా నాగరాజు, చీనూరి నరసయ్య, దయ్యాల రాములు, సింగనబోయిన సోమయ్య, అల్వాల ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గంగమ్మ తల్లి పండుగ

**నడిగూడెం, జూన్ 22 (విజన్ ఆంధ్ర):**



నడిగూడెం మండల పరిధిలో యాదవుల ఆరాధ్య దైవం గంగమ్మ తల్లి, పండుగ వేడుకలు అత్యంత వైభవంగా, ఆధ్యాత్మిక ఉత్సాహంతో జరిగాయి. ఈ వేడుకల్లో మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొని, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ ప్రాంగణానికి చేరుకున్న మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్‌కు యాదవ సంఘం నాయకులు, స్థానిక పెద్దలు సాంప్రదాయబద్ధంగా, మంగళవాయిద్యాల నడుమ పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన ఆలయంలో గంగమ్మ తల్లిని దర్శించుకుని, మొక్కులు చెల్లించుకున్నారు. అర్చకులు ఆయనకు తీర్థప్రసాదాలు అందజేసి, వేద ఆశీర్వచనాలు పలికారు.పూజా కార్యక్రమాల అనంతరం మాజీ ఎమ్మెల్యే మాట్లాడారు. యాదవుల ఆరాధ్య దైవమైన గంగమ్మ తల్లి పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోందన్నారు. గంగమ్మ తల్లి కృపాకటాక్షాలతో నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని, సకాలంలో వర్షాలు కురిసి పంటలు పండాలని ఆయన ఆకాంక్షించారు.పండుగ సందర్భంగా గ్రామానికి భక్తుల రాకతో కోలాహలంగా మారింది. యాదవ సోదరులు భక్తిశ్రద్ధలతో అమ్మవారికి నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, యాదవ సంఘం ప్రముఖులు, వివిధ గ్రామాలకు చెందిన ముఖ్య నాయకులు, కార్యకర్తలు, మరియు గంగమ్మ తల్లి గుడి కమిటీ సభ్యులు,గునుగుంట్ల వెంకన్న, నక్క సైదులు, గునుగుంట్ల ఆంజనేయులు, అమర బోయిన సైదారావు కన్నబోయిన వెంకన్న, కన్నెబోయిన కృష్ణమూర్తి, మేకల గంగరాజు, మేకల వీరబాబు, వట్టి ఉపేందర్, కాటబోయిన నవీన్, కన్నె పైన మురళీకృష్ణ, బొమ్మల పైన చందు, నక్క మహేష్, సాయి, గుణగంట్ల రమేష్, ఆలయ పూజారి గునుగుంట్ల భీమరాజు కమిటీ సభ్యులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**గుండాల, జూన్ 22 (విజన్ ఆంధ్ర):**




యువతను మత్తు పదార్థాల బారిన పడకుండా కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని, డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి ప్రజలంతా భాగస్వాములు కావాలని గుండాల ఎస్సై ఎం. శోభన బాబు పిలుపునిచ్చారు. గుండాల మండలంలోని వెల్మజల గ్రామంలో నిర్వహించిన డ్రగ్స్ నిర్మూలన అవగాహన కార్యక్రమంలో ఎస్సై శోభన్ బాబు మాట్లాడుతూ విద్యార్థులు, యువత, గ్రామ ప్రజలకు మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు మత్తు పదార్థాలకు బానిసైన వారి జీవితాలు చిన్నాభిన్నం అవుతాయని, ముఖ్యంగా యువత తమ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. డ్రగ్స్ వినియోగం వ్యక్తిగత ఆరోగ్యంతో పాటు కుటుంబాలు, సమాజాన్ని కూడా తీవ్రంగా ప్రభావితం చేస్తుందని తెలిపారు."డ్రగ్స్ వద్దు -- స్పోర్ట్స్ ముద్దు" అనే నినాదాన్ని ముందుకు తీసుకెళ్తూ యువత క్రీడల వైపు మళ్లాలని, చదువుతో పాటు క్రీడల్లోనూ ప్రతిభ కనబరిస్తే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని పేర్కొన్నారు. క్రమశిక్షణ, లక్ష్యసాధన, ఆరోగ్యకరమైన జీవన విధానం ద్వారా యువత ఆదర్శవంతమైన భవిష్యత్తును నిర్మించుకోవచ్చని అన్నారు.ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు గౌసుద్దిన్ అధ్యక్షత వహించగా, గ్రామ సర్పంచ్ శ్రీమతి కురిమిళ్ల కవితా శ్రీనివాస్, మండల విద్యాధికారి అగ్గి రాములు, ఉపసర్పంచ్ మహేందర్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ బొడ్డుపల్లి రేణుక ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. హెల్పింగ్ సొసైటీ అధ్యక్షుడు సింగారం రమేష్, వార్డు సభ్యులు, ఉపాధ్యాయ బృందం కూడా పాల్గొన్నారు.

## రాజకీయ పార్టీల బూత్ లెవల్ ఏజెంట్లకు శిక్షణ

**గుండాల, జూన్ 22 (విజన్ ఆంధ్ర):**



గుండాల మండలంలోని వివి ధ రాజకీయ పార్టీల బూత్ లెవల్ ఏజెంట్లకు సోమవారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని తహ సీల్దార్ హరికృష్ణ, ట్రైనర్ చిత్తరం జన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ హరికృష్ణ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో బూత్ లెవల్ ఏజెంట్ల పాత్ర అత్యంత కీలకమని అన్నారు. ఓటరు జాబితాలో పేర్లు, వార్డుల వివరాలు, మరణించిన వారి పేర్లు, ఇతర ప్రాంతాలకు మారిన వారి వివరాల విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఓటర్ల జాబితాలో పొరపాట్లు జరిగితే ఎన్నికల ప్రక్రియలో ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉంటుందని పేర్కొన్నా రు.దఎన్నికల సమయంలో ఒక వార్డు ఓటరు మరో వార్డులో నమోదవడం, మరణించిన వారి పేర్లు కొనసాగడం వంటి సమస్యలను ముందుగానే గుర్తించి సరిచేయాలని సూచించారు. ఎన్నికల సంఘం అందించే శిక్షణను పూర్తిగా అర్థం చేసుకుని అమలు చేస్తే ఎన్నికలను సజావుగా నిర్వహించవచ్చని తెలిపారు. అయితే ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం వల్ల విద్యార్థుల విద్యా భ్యాసానికి అంతరాయం కలుగుతోందని విద్యార్థులు అభిప్రాయపడ్డారు. ఇటువంటి శిక్షణ కార్యక్రమాలను ఎంపీడీవో కార్యాలయం లేదా రైతు వేదికలో నిర్వహించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జీపీఓ లింగ య్య, వివిధ గ్రామాలకు చెందిన బూత్ లెవల్ ఏజెంట్లు మల్లారెడ్డి, రుద్ర య్య, రామచంద్ర యాదవ్, రాజశేఖర్ రెడ్డి, దివాకర్ రెడ్డి పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీలోకి చేరికలు..

**నూతనకల్, జూన్ 22 (విజన్ ఆంధ్ర)**



మండల పరిధిలోని యడవల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మన్యం ముత్తయ్య, దుండిగల శ్రీను,పిట్టల మనోజ్, వనం వెంకటేష్ లతో పాటు పలువురు నాయకులు తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్ సమక్షంలో సోమవారం బిఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలోకి నూతనంగా చేరిన వారిని కిషోర్ కుమార్ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మం డల పార్టీ అధ్యక్షుడు మున్న మల్లయ్య యాదవ్,మాజీ పిఏసిఎస్ చైర్మన్ కనకటి వెంకన్న,బిఆర్ఎస్ పార్టీ మండల అధికార ప్రతినిధి బత్తుల విద్యాసాగర్,బీసీ సెల్ మండల అధ్యక్షుడు రేసు వెంకటేశ్వర్లు, ఎస్సీ సెల్ అధ్యక్షులు బత్తుల విజయ్, తుంగతుర్తి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గాజుల తిరుమలరావు,గ్రామ సర్పంచ్ భూలక్ష్మి వెంకన్న,గ్రామ శాఖ అధ్యక్షుడు బొడ్డు వెంకన్న, ప్రధాన కార్యదర్శి సంధ్య,జ్యోతి, గాజుల ఉపేందర్, ఆకిటి యాదగిరి,తలారి వీరయ్య, గాజుల సుదర్శన్,ప్రవీణ్, వెంకన్న, బిక్షం, శ్రీను,ధర్మయ్య, సోమ,హుస్సేన్,మల్లేష్,సైదులు, గంగయ్య, సైదులు,ముత్తయ్య, అమృతయ్య,దుర్గయ్య,వెంకన్న పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ పెద్దవూర మండల నూతన అధ్యక్షుడిగా కృష్ణ నాయక్ నియామకం

**నాగార్జునసాగర్ ,జూన్22( విజన్ ఆంధ్ర);**



కాంగ్రెస్ పార్టీ మండల నూతన అధ్యక్షుడిగా పెద్దవూర మండలం, చింతపల్లి గ్రామానికి చెందిన జటవత్. కృష్ణ నాయక్ నియామకం అయ్యారు. కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ సోమవారం నియామక ఉత్తర్వులను జారీ చేశారు. తనపై నమ్మకం ఉంచి పెద్దవూర మండల అధ్యక్షు డుగా ఎన్నుకున్నందుకు మాజీ సిఎల్పి నేత కుందూరు జానారెడ్డి,ఉమ్మడి నల్లగొండ జిల్లా పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి,నాగార్జునసాగర్ నియోజకవర్గ శాసనసభ్యులు కుందూరు జయవీర్ రెడ్డి,మాజీ జడ్పి వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు పున్న కైలాస్, హాలియా మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి,అబ్బిడి.కృష్ణ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు. వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం మండల నాయకులతో కలిసి మరింత కృషి చేస్తామని జటవత్. కృష్ణ నాయక్ తెలిపారు.

## అంబేద్కర్ విగ్రహానికి ట్రాఫిక్ అంతరాయం లేదంటూ ప్రజావాణిలో వినతి

**గరిడేపల్లి, జూన్ 22 విజన్ ఆంధ్ర**



గరిడేపల్లి మండల కేంద్రంలో గరిడేపల్లి-ఆలింగపురం మార్గంలోని 100 అడుగుల ఆర్అండ్బీ రహదారి డివైడర్ మధ్య ఏర్పాటు చేసిన భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం ప్రజా రవాణాకు ఎలాంటి ఆటంకం కలిగించడం లేదని జై భీమ్ కమిటీ ప్రతినిధులు తెలిపారు. గ్రామ ప్రజల అభిప్రాయం మేరకు ఈ విషయాన్ని తెలియజేస్తూ సోమవారం సూర్యాపేట కలెక్టరేట్లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వినతిపత్రం సమర్పించినట్లు జై భీమ్ కమిటీ అధ్యక్షుడు కొత్తపల్లి రవి వెల్లడించారు. ఈ సందర్భంగా ఎంఆర్పీఎస్, ఎంఎస్పీ రాష్ట్ర నాయకుడు ఇంజమూరి మల్లయ్య మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహం గరిడేపల్లి మండల కేంద్రంలో ఉండటం గర్వకారణమన్నారు. ప్రజా ఆమోదంతో, ట్రాఫిక్కు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేసిన విగ్రహంపై కొందరు కావాలనే అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ ఆటంకాలు సృష్టిస్తున్నారని ఆరోపిం చారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పరిస్థితిని పరిశీలించి అంబేద్కర్ విగ్రహానికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రక్షణ కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. అవసరమైతే ఉద్యమానికి సిద్ధంగా ఉంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎడవెల్లి చంద్రయ్య, కుర్రి వెంకన్న, నవీన్, పోతుగంటి మధు, నకిరేకంటి రవి, పిట్ట వెంకటేష్, నందిపాటి రవీందర్, బచలకూరి నాగార్జున, ఆలంపల్లి శేఖర్, పిట్ట నాగార్జున, పిట్ట నరసయ్య, మచ్చ విష్ణు, మాతంగి నరసింహ పాల్గొన్నారు.

## ప్రైవేట్ స్కూల్ బస్సులను అడ్డుకున్న గ్రామస్తులు

**గుండాల జూన్ 22 (విజన్ ఆంధ్ర):**




గుండాల మండలంలోని మరిపడిగ గ్రామంలో సోమవారం ప్రైవేట్ పాఠశాలల బస్సులను గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు మరియు గ్రామస్తులు అడ్డుకున్నారు. గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల ఎంపీయూపీఎస్ మరిపడిగలో నాణ్యమైన విద్య అందుబాటులో ఉండగా, విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన మౌలిక సదుపాయాలు, అర్హత కలిగిన ఉపాధ్యాయులు, ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు, మధ్యాహ్న భోజన పథకం వంటి అనేక సౌకర్యాలు ప్రభుత్వం కల్పిస్తోందని తెలిపారు. గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి అందరూ సహకరించాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరగడం ద్వారా విద్యా ప్రమాణాలు మరింత మెరుగుపడతాయని, గ్రామాభివృద్ధికి కూడా దోహదపడుతుందని పేర్కొన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని విజ్ఞప్తి చేశారు.

## దేవరకొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షునిగా ఎండి రైస్

**దేవరకొండ, జూన్ 22, (విజన్ ఆంధ్ర) :**



దేవరకొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా దేవరకొండ పట్టణానికి చెందిన నాలుగో వార్డ్ కౌన్సిలర్ ఎండి రైస్ ను నియమిస్తూ జిల్లా పార్టీ అధ్యక్షుడు పున్న కైలాష్ నేత సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా పట్టణ నూతన అధ్య క్షుల ు రైస్ మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకంతో దేవరకొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన ఎమ్మెల్యే బాలు నాయక్ కు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ తనపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలను, ప్రజా సంక్షేమ పథకాలను ఇంటింటికీ తీసుకెళ్లి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. తన ఎన్నికకు సహకరించిన పట్టణ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## గురుకుల పాఠశాలలో గంజాయి, డ్రగ్స్ నిర్మూలనపై అవగాహన సదస్సు

**నేరేడుచర్ల, జూన్22 విజన్ ఆంధ్ర**



అంతర్జాతీయ మత్తుపదార్థాల వ్యతిరేక మరియు అక్రమ రవాణా నిరోధక దినోత్సవం జూన్ 26 సందర్భంగా జిల్లా ఎస్పి నరసింహ ఐపిఎస్ ఆదేశాల మేరకు నేరేడుచర్ల మండల కేంద్రంలో గల గురుకుల పాఠశాల నందు పోలీసుల ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించి డ్రగ్స్ నిర్మూలన, గంజాయి నిర్మూలన పట్ల విద్యార్థులను చైతన్యవంతం చేశాం అని ఎస్ఐ తెలిపినారు. మాదకద్రవ్యాల నిర్మూలన అంతర్జాతీయ దినోత్సవం జూన్ 26 సందర్భంగా మండల పరిధిలో వారం రోజులపాటు డ్రగ్స్ నిర్మూలన అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. విద్యార్థి దశ నుంచే గంజాయి లాంటి మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలని, జీవితాలను నాశనం చేసే వ్యసనాల బారిన పడకూడదని పిలుపునిచ్చారు. గంజాయి, డ్రగ్స్ వంటి మత్తుపదార్థాల వల్ల కలిగే శారీరక, మానసిక నష్టాలను వివరించారు. గంజాయి, డ్రగ్స్ మత్తు పదార్థాలు వాడినా, విక్రయించినా లేదా రవాణా చేసినా చట్టపరంగా ఎదురయ్యే కఠినమైన శిక్షలను హెచ్చరించారు విద్యార్థులు కేవలం చదువు, క్రీడలపైనే దృష్టి సారించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. ఎవరైనా మత్తుపదార్థాలు విక్రయిస్తున్నట్లు తెలిస్తే వెంటనే పోలీసులకు డయల్ 100, 112 కు, తెలంగాణ రాష్ట్ర ఈగల్ పోలీస్ టోల్ ఫ్రీ నంబర్ 1908 కి సమాచారం అందించాలని సూచించారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు రహస్యంగా ఉంచబడుతాయని తెలిపారు. మత్తుపదార్థాల రహిత సమాజ స్థాపనకు అందరూ కలిసికట్టుగా కృషి చేస్తామని ఈ సందర్భంగా విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు.

## 12 మంది పేకాట రాయుళ్ల అరెస్ట్ 6 బైకులు,9,100 నగదు స్వాధీనం

**మిర్యాలగూడ, జూన్ 22,( విజన్ ఆంధ్ర ):**

మిర్యాలగూడ టూ టౌన్ పరిధిలోని అశోక్ నగర్, ప్రకాష్ నగర్ లోని పేకాట స్థావరాలపై సోమవారం పోలీసులు మెరుపు దాడి చేసి 12 మంది పేకాటరాయుళ్లను అరెస్టు చేసినట్లు సిఐ జెట్టి సోమనరసయ్య తెలిపారు. అశోక్ నగర్ లో 8 మంది నిందితుల నుండి 4 బైకులు, 6,600 నగదు, 8 సెల్ ఫోన్లు, ప్రకాష్ నగర్ లో నలుగురు నిందితుల వద్ద 2,500 నగదు, రెండు బైకులు నాలుగు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సి ఐ తెలిపారు. అక్రమంగా పేకాట ఆడినా, అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రకాష్ నగర్ లో నలుగురు నిందితుల వద్ద 2,500 నగదు, రెండు బైకులు నాలుగు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసిలో దర్యాప్తు చేస్తున్నట్లు సి ఐ తెలిపారు. అక్రమంగా పేకాటకార్యకలాపాలు ఆడినా, అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## పిడుగుపాటుతో గేదెల కాపరి మృతి

**తిరుమలగిరి సాగర్ జూన్ 22 విజన్ ఆంధ్ర :**



మండలం లోని బోయగూడెం గ్రామంలో సోమవారం సాయంత్రం ఉరు ములు మెరుపులతో వచ్చిన వర్షానికి పిడుగు పాటుతో పుట్టపాక మల్లయ్య (45) అనే వ్యక్తి గేదెలు మేపడా నికి వెళ్లగా పిడుగు పాటుకు మృతి చెందాడు. మృతుడికి ఇద్దరు కుమారులు ఎస్ఐ వీరశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం రోజు వారి పనుల్ల నిమ్మితం గేదె ల మేపడానికి వెళ్లగా సాయంత్రం ఒక్కసారికి ఉరుములు మెరుపులతో కూడిన వర్షం రాగ చీకటి పడిన ఇంటికి రాకపోవడంతో గ్రామస్థులు వెతకగా మల్లయ్య పిడుగు పాటు తో విగత జీవిగా పడిపోయి మరణించడం జరిగింది అన్నారు. మల్లయ్య మృతితో గ్రామంలో ఒక్కసారిగా విషాద ఛాయలు అలుముకు న్నాయి మృతుండి భార్య పది సంవత్సరాల క్రితం మరణించగా ఇద్దరు కుమారులు బ్రతుకు దెరువు కొరకు హైదరాబాద్ లో కుమారులు చదువు తో పాటు పేపర్ బాయ్ గా జీవనం గడుపుతూ పై చదువులు కొనసాగిస్తు న్నారు. అన్నారు కేసు దర్యాప్తు చేసి పోస్ట్ మార్టం నిమిత్తం నాగార్జున సాగర్ కమల నెహ్రూ హాస్పిటల్ కి తరలించడం జరిగింది అన్నారు